విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 05 డిసెంబరు 2024 8 పేజీలు

ఎమ్మెల్సీ పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్లు

కొవ్వూరులో

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు/భీమవరం/కొవ్వూరు : ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో నిబంధలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలింగ్ అధికారులను ఏలూరు జిలాష్ట్ర కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం స్థానిక కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో నిబంధనల మేరకు వుండవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రంలో 896 మంది హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుని బుధవారం రాత్రి పోలింగ్ కేంద్రం వద్దే ఉండాలన్నారు. బ్యాలేట్ బాక్స్ లకు ఏజెంట్ల సమక్షంలో సీల్ వేసి పోలింగ్ నిర్వహణకు సిద్ధం కావాలన్నారు. గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించా లన్నారు. పోలింగ్ ప్రక్రియను మైక్రో అబ్జర్వర్లు క్షుణ్ణంగా పరిశీలించి అన్ని అంశాలను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా 20 పోలిగ్ కేంద్రాలు

కుక్కునూరు మండలంలో జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ బిల్డింగ్, వేలేరుపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జీలుగుమిల్లిలో జిల్లా పరిషత్ హైస్కూల్, బుట్టాయగూడెంలో హైస్కూల్, పోలవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొయ్యలగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జంగారెడ్డిగూడెంలో జెడ్పీ బాలికల హైస్కూల్, టి.నరసాపురంలో ఎంపీపీ స్కూల్, కామవరపుకోటలో జెడ్పీ హైస్కూల్, ద్వారకా తిరుమలలో ఎంపీ అప్పర్ ప్రైమరీ స్కూల్, చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్, లింగపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్, ఉంగుటూరులో జిల్లా పరిషత్ హైస్కూల్, భీమడోలులో ఎంపీపీ స్కూల్, పెదవేగిలో జిల్లా పరిషత్ హైస్కూల్, పెదపాడులో జిల్లా పరిషత్ హైస్కూల్, ఏలూరు అర్బన్ లో కోతదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలూరు రూరల్ లో శ్రీమాగంటి అంజనేయ సత్యవతి జిల్లా పరిషత్ హైస్కూల్ (చాటపర్రు), దెందులూరులో గారపాటి హైమావతి జిల్లా పరిషత్ హైస్కూల్, నిడమర్రులో ఎజీకే జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

భీమవరంలో : నేడు నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి ▶మిగతా 2లో..

ఉపాధిపై వేటు తగదు

- రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అన్ని కంపెనీలు, రైస్ మిల్లులపై తనిఖీలు నిర్వహించాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పోర్ట్‌లో నిత్యం అనేక వేలమంది హమాలీ కూలీలు ఉపాధి పొందే వారని, ప్రస్తుతం హమాలి కూలీలకు ఉపాధి కరువైందని, రాజకీయ ఉనికి కోసం హమాలీ కూలీల పై వేటు తగదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్‌లో నిత్యం ఎగుమతులు, దిగుమతులు జరుగుతూ ఉంటాయని, పోర్టును నమ్ముకుని అనేక వేలమంది హమాలి కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని, కాకినాడ పోర్టు నుండి బియ్యం ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేయడానికి కాకినాడలో అనేక కంపెనీలు ఉన్నాయని, ఇతర దేశాలకు బియ్యం ఎక్స్పోర్ట్ పై కస్టమ్స్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. అధికారులు పర్మిషన్ లేకుండా ఒక్క బస్తా కూడా ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ జరగదని, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగితే ఆ బాధ్యత అధికారులదేనని, వారిని సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు. కాకినాడలో ఉన్న హమాలీ కూలీలు పగలు మాత్రమే ఎగుమతులు, దిగుమతులు పనులు ▶మిగతా 2లో..

వేగ జ్యువెలర్స్
ఇప్పుడు మన కాకినాడ లో
సరికొత్త నగల లోకం

బంగారు మనసున్న
తెలుగుదనాల నిలువెత్తు రూపం
శ్రీ బాలయ్య బాబు గారి
చేతుల మీదుగా
నేడే
ప్రారంభం
తేది: 05-12-2024
సమయం: మ॥ గం. 3:36 ని॥లకు

హీరోయిన్
సంయుక్త మీనన్
పాల్గొంటారు

ప్రజలందరికీ
ఇదే మా ఆహ్వానం

VEGA
JEWELLERS

దివిలోనైనా.. భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.

ప్రారంభోత్సవ ఆఫర్లు

అన్ని బంగారు ఆభరణాలపై
తరుగు Starts From 4.99% to 11.99%

EF, VVS CERTIFIED
డైమండ్ Per Ct
Rs.50,999/-మాత్రమే

*T&C Apply

ఈ ఆఫర్స్ 5-12 డిసెంబర్ 2024 వరకు మాత్రమే

ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA

బాలాజీ చెరువు దగ్గర, రెవెన్యూ వార్డ్ 10, కాకినాడ
Call: 90001 51636

follow us vegajewellers

VISION - 9966 547 998

విజయవంతంగా శ్రీసంతాన నాగేంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - కైకలూరు: కైకలూరు పట్టణంలో శ్రీసంతాన నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 2వ తేదీ నుండి నాలుగవ తేదీ వరకు నిర్వహించామని ఆలయ ధర్మకర్త చావలి శంకరశాస్త్రి తెలియజేశారు. కైకలూరు మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న శ్రీఆంజనేయస్వామి గుడి వెనుక కాలువ గట్టు నుండి దానగూడెం వెళ్లే రహదారిలో వెలసిన శ్రీస్వామివారి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టా కార్యక్రమాన్ని త్రయాహ్నిక దీక్షతో ప్రారంభించి శ్రీగణపతి, శ్రీసంతాన నాగేంద్రస్వామి, శిఖర,నాగబంధ, మయూర వాహన ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.46 నిమిషాలకు ప్రతిష్ఠా కార్యక్రమం జరిగిందని అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల శాంతి కళ్యాణం,అఖండ అన్న సమారాధన చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

విశాలాంధ్ర - ఉంగుటూరు: పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో 8 మందికి రూ. 15 లక్షల24 వేల,964లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న 8మందికి సిఎంఆర్ఎఫ్ కింద చెక్కులు పంపిణీ చేశామన్నారు. సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధని, వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉంగుటూరు మండలంలో ఉంగుటూరు గ్రామానికి చెందిన సుంకవల్లి సులోచన రాణికి రూ.2 లక్షల99 వేల400, కాగుపాడు గ్రామానికి చెందిన కడియాల బాపయమ్మకి రూ.1 లక్ష62 వేలు,నాచుగుంట గ్రామానికి చెందిన కాజా వీర్రాజు కి రూ.1 లక్ష25 వేల185 చెక్కులను అందజేశారు. గణపవరం మండలంలో పిప్పర గ్రామానికి చెందిన మీసాల చింటూకు రూ.5 లక్షల14 వేల 533, దిరిమెల్లి ఆదిలక్ష్మి కి రూ. 81వేలు, నిడమర్రు మండలం ఛానమిల్లి గ్రామానికి చెందిన దూలం సత్యనారాయణకు రూ. 1 లక్ష43 వేల 338 లు, దేవర గోపవరం గ్రామానికి చెందిన తుమ్మూరి వరలక్ష్మికి రూ. 1 లక్షచెక్కులను అందజేశారు. భీమడోలు మండలానికి చెందిన సుందరపల్లి శివ నరేంద్రకు రూ.99 వేల 508 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో దివ్యాంగులను ఆదరించాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : దివ్యాంగులను అందరితో సమానంగా అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించేలా చేయూతనివ్వాలని ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపితే వారి భవిష్యత్తును ఉన్నత స్థితిలో తీర్చిదిద్దవచ్చు న్నారు. నడవలేని పిల్లలకు సర్పంచ్ ట్రైసైకిల్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ స్కూల్ బిళ్ళపాడు రిటైర్డ్ ఉపాధ్యాయులు సాయిబాబు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలు, ఫిజియోథెరపీ, గృహంలో చేపట్టే వ్యాయామాలు, పలు విషయాలు వివరించారు. జడ్పీ స్కూల్ హెచ్ఎం విజయ్ కుమార్, సీఆర్పీలు, ఐఈఆర్పిడబ్ల్యు మోహన ఫణికుమారి , బి.నీలిమ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు

(1వ పేజీ తరువాయి)

జిల్లాల పరిధిలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది, మెటీరియల్ ఆర్వోల పర్యవేక్షణలో ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబరు 5 గురువారం బ్యాలెట్ పద్ధతిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి ఆయా పోలింగ్ సామాగ్రి భీమవరం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన మధ్యంతర రీసెప్షన్ కేంద్రానికి తరలించి, అదే రోజు రాత్రి బ్యాలెట్ బాక్సు, ఇతర పత్రాలు అత్యంత భద్రత మధ్య కాకినాడకు తరలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 9వ తేదీన కాకినాడ లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు వ్యవహరిస్తారని తెలిపారు.

కొవ్వూరులో: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. బుధవారం కొవ్వూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టరు ప్రశాంతి, అధికారులకు సూచనలిచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్ల ను ఓటు హక్కును వినియోగించు కునేందుకు అనుమతించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కును వేయనున్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే ముందు ఓటర్ల జాబితా అనుసరించి ఓటర్ల ను అనుమతించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, పోలింగ్ ఏజెంట్స్ కు జారీ చేసిన గుర్తింపు కార్డులను పరిశీలించడం, తగిన సీటింగ్ ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.

మౌలిక వసతులు కల్పించడం పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. కలెక్టర్ వెంట కొవ్వూరు మండలం తహసిల్దార్ ఎం. దుర్గా ప్రసాద్, ఎంపిడివో సుశీల, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వేటు తగదు

(1వ పేజీ తరువాయి)

చేస్తూ ఉంటారని, రాత్రి సమయంలో బియ్యం ఎక్స్పోర్ట్ చేస్తున్న కంపెనీలపై తక్షణమే తనిఖీలు నిర్వహించాలని, స్థానికులకే మొదట ప్రాధాన్యత కల్పించి హమాలీలకు ఉపాధి భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడ జిల్లాలో ప్రముఖ వ్యాపారవేత్తలు పేరుగాంచిన రైస్ బ్రాండ్ గల కంపెనీలు పిడిఎస్ బియ్యం కొంటున్నారని, ఆయా కంపెనీలపై తనిఖీలు చేయడానికి అధికారులు సాహసించడం లేదని, ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలని, రేషన్ బియ్యం కొంటున్న అన్ని కంపెనీలపై, పేరుగాంచిన ప్రముఖ వ్యాపారవేత్తల రైస్ మిల్లులపై తనిఖీలు నిర్వహించాలని తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.1/2024

Between :

గుమ్ములూరి సత్యవతి - వాది

మరియు

పూసల వీరాస్వామి వగైరా - ప్రతివాదులు

To ప్రతివాదులు:

1. Pusala Veera Swamy, S/O. Venkata Rama Rao, age: 55 years, R.M.P. Doctor, D.No.19-1-146, Chinamamidipalli, Narsapur Mandal. W.G.Dt. N.J.C.J.C.
2. Pusala Satya Bhaskar, S/O. Veera Swamy, 29 years, D.No.19-1-146, Chinamamidipalli, Narsapur Mandal. W.G.Dt. N.J.C.J.C.
3. Yarramsetti Lakshmi Durga, W/O. Venkateswara Rao, age: 31 years D.No. 3-142, Lankalakoderu, Palakol Mandal. W.G.Dt. P.J.C.J.C.

పై నెంబర్ దావాలో సమన్లు మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు పంపినను మీరు సదరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, మీకు పై నెంబర్ దావాలో సమన్లు ఈ పేపర్ ప్రకటన ద్వారా Substitute serviceగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి ది. 16-12-2024 తేదీకి సదరు దావాను వాయిదా వేసి యున్నారు.

కావున ఆ రోజున అనగా ది. 16-12-2024 తేదీన ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు ప్రత్యక్షంగా గానీ లేక మీ తరపు లాయరు గారు ద్వారా గానీ హాజరై మీ తరపు వాదనను దాఖలు చేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షంలో పై నెంబరు దావా విచారణ జరుపబడును.

(As per order dated 3-12-2023 in I.A.No.908/2024)

మజ్జి వీర వెంకట సత్య వర ప్రసాద్
అడ్వకేట్, పాలకొల్లు - 534 260
మొబైల్ నెం. 9393222736

పాలకొల్లు, తేది: 4-12-2024

ఆక్వా షాపులలో నిషేధ మందులు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర - గణపవరం: ఆక్వా నిషేధిత మందులు విక్రయిస్తే ఆ షాపుపై చర్యలు తీసుకుంటామని ఏలూరు, జంగారెడ్డిగూడెం ఇన్ చార్జి డ్రగ్ ఇన్స్పెక్టర్ షేక్ అబీద్ అలీ అన్నారు. బుధవారం గణపవరంలో ఆక్వా మందులు అమ్మకం షాపులను తనిఖీలు నిర్వ హించినట్లు ఆయన తెలిపారు.

నిషేధిత ఆక్వా మందులు విక్రయిస్తున్న పలు దుకాణాలపై ఔషధ నియంత్రణ అధికారులతో దాడులు చేయడం జరిగిం దని ఆయన తెలిపారు. నిషేధ ఔషధాలు విక్రయిస్తున్న సుధా ఆక్వా, రాజేష్ ఆక్వా రెండు దుకాణాలపై కేసు నమోదు చేస్తామని అబీద్ అలీ తెలిపారు.

CHANGE OF NAME

I, VENNI LAKSHMI (New Name), W/O SURYANARAYANA, Previously Called VENNI LAKSHMI ACCHAYAMMA (Old Name), Resident of D.No:1-98, Gandhi Veedhi, Aibhimavaram Village, Akividu Mandal, W.G.Dt., AndhraPradesh, Pin:534235. I have changed my name from VENNI LAKSHMI ACCHAYAMMA (Old Name) To VENNI LAKSHMI (New Name) for all practical purposes.

రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉండి : ఈనెల ఆరో తేదీ నుండి గ్రామాల్లో జరిగే రెవెన్యూ గ్రామసభలను రైతులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ కావడి నాగార్జున పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, రైతులతో సంయుక్త సమావేశం ఆర్ఐ కార్తీక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించి భూ రికార్డులు, భూములకు సంబంధించిన సమస్యలను గ్రామసభల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈనెల ఆరో తేదీ పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ రెవెన్యూ గ్రామసభలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను సభల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ రంగరాజు

విశాలాంధ్ర-ఉండి : ఉపాధ్యాయుడిగా వృత్తిలో రాణించి, బహుముఖ ప్రజ్ఞాశాలిగా విశేష ప్రతిభ కలిగి డాక్టరేట్ పొందిన గాదిరాజు రంగరాజు మాష్టార్ అభినందనీయులని గృహవిజ్ఞాన శాస్త్రం సైంటిస్ట్ మెర్సీయానా డెబోరో అన్నారు.ఉండి మండలం ఎన్ఆర్పి అగ్రహారం చెరువుగట్టుపాలెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం గాదిరాజు రంగరాజు మాష్టార్ను పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ముక్కు వేంకట సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గృహవిజ్ఞాన శాస్త్రం సైంటిస్ట్ మెర్సీయానా డెబోరో మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రజలను చైతన్య పరుస్తూ నాటకం పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందటం అభినందనీయం అన్నారు. రంగరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్, లయన్స్ క్లబ్ మాజీ జోన్ ఛైర్మన్ కన్నెగంటి రూత్ కళ, మాజీ సర్పంచ్ కౌరు కోటేశ్వరరావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పాలతీర్థపు నర్సింగరావు, పాఠశాల హెచ్ ఎం పులిదిండి సత్యం, పాఠశాల ఎస్ ఎంసి ఛైర్మన్ పద్మ, మాజీ ఛైర్మన్ శ్రీలక్ష్మి,అంగన్వాడీ టీచర్ లలిత, అంజమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రేమ, సంతోష సమాధానాలతో నింపేదే క్రిస్మస్

విశాలాంధ్ర-ముదినేపల్లి : ప్రేమ, సంతోష సమా ధానాలతో నింపేదే క్రిస్మస్ సందేశమని బ్రదర్ వి.విజయకుమార్, ఎం.ఎం కిషోర్ పేర్కొన్నారు. ముదినేపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో లెమెన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణ భయముచేత దాస్యమునకు లోనైనా వారిని పాపము నుండి శాపము నుండి విడిపించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చారని, ఆయన యందు నివసించి నిత్యజీవం సంపాదించు కోవాలన్నారు. సి.ఎస్.ఐ పారిస్ పాస్టర్ తిమోతి, మీడియా పాత్రికేయులతో కలసి క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ గీతాలు అందరిని అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో వి. మోహన్‌రావు, దుర్గారావు, మీడియా ప్రతినిధులు సిహెచ్ నాగరాజు, జి. చంద్రశేఖర్, బి. శివరాజ్, ఎన్.శివ, పి. సందేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువైద్యశాల నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టండి

ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: పోలవరం మండలం కొత్తపట్టిసీమలో పశువైద్యశాల నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య శాఖ మంత్రి

కింజరాపు అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ను ఆదేశించారు.కొత్తపట్టిసీమలో 1977లో స్థాపించిన పశువైద్యశాల ద్వారా ఆరు పంచాయతీల పరిధిలోని 5 వేల పశువులకు చికిత్స అందిస్తున్నారని, గతంలో నిర్మించిన భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇటీవల మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించే క్రమంలో పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా వెటర్నరీ ఆసుపత్రికి నూతన భవనం మంజూరు చేయాలని పోలవరం ప్రాంత ప్రజల తరపున ఎంపీ మహేష్ కుమార్ మంత్రిని అభ్యర్థించారు. ఎంపీ మహేష్ కుమార్ వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు ఈ మేరకు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.తన విన్నపానికి తక్షణం స్పందించి ఆదేశాలు జారీ చేసిన మంత్రికి ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

6 నుంచి రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర- పాలకోడేరు : భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశానుసారం ఈనెల 6 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు పాలకోడేరు మండలంలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దారు ఎన్. భారతి విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే పూర్తికాని గ్రామాలు, ముందు రీ సర్వే నిర్వహించి, తదుపరి రీ సర్వే పూర్తయిన రెవిన్యూ గ్రామాలలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు, రెవిన్యూ సమస్యలు వ్యక్తులందరి నుండి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించే దిశగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉండి రైల్వే గేటు మూసివేత

విశాలాంధ్ర - ఉండి : ఉండి రైల్వే గేటు ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం ఏడు గంటల నుండి 18వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయం వరకు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 165 జాతీయ రహదారిపై ఉండి వద్ద ఉన్న రైల్వే గేటు ను వివిధ మరమ్మతుల నిమిత్తం తొమ్మిది రోజులు పాటు మూసి వేస్తున్నామన్నారు. వాహనదారులు, బాటసారులు, ప్రయాణికులు సదరు విషయాన్ని గమనంలో పెట్టుకొని రాకపోకలు సాగించాలని విజ్ఞప్తి చేశారు.

నాణ్యత ప్రమాణాలతో రహదారులు నిర్మించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రామాలలో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించాలని ఎంపీడీవో వాణి ఆదేశించారు. లింగపాలెం మండలంలో జరుగుతున్న రహదారుల నిర్మాణాన్ని ఈమె తనిఖీ చేశారు. నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులకు

గురి కాకూడదనే లక్ష్యంతో సిమెంట్ రహదారుల నిర్మాణాన్ని చేపట్టిందని ఎంపీడీవో వివరించారు. నిర్మాణాలు పూర్తయిన రహదారులకు ఇరువైపులా మార్జి నులలో మట్టి వేయాలని తెలిపారు. మార్జిన్లు సరిచేయకపోతే రహదారులు నిర్మించినా ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంటుందని అటువంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రమైన లింగపాలెంలో నిర్మించిన రహదారులను ఎంపీడీవో తనిఖీ చేశారు.

హేలాపురి రోడ్ల విస్తరణలో మాస్టర్ ప్లాన్

- అభివృద్ధి పనుల విషయంలో క్వాలిటీ కంట్రోల్ తనిఖీ తప్పనిసరి
- ఆయిల్ వినియోగానికి జిపిఆర్ఎస్ ట్రాకర్ అమరుస్తాం
- ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తాం
- ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని రాబోయే కాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రజాప్రతినిధుల సహకారంతో త్వరలో ఏలూరు నగరంలో రోడ్ల విస్తరణ విషయంలో మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్ చెప్పారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ అమలు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

ఏలూరులోని నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ భాను ప్రతాప్ "విశాలాంధ్ర ప్రతినిధి"తో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ప్రస్తుతం నూతనంగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని వివరించారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన రూ.2 కోట్ల రూపాయల నిధులతో నగరంలో అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టినట్లు చెప్పారు. ఏలూరు నగరంలోని వన్ టౌన్, ఆర్ఆర్ పేట, మరికొన్ని ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, వీటిని ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. ఇక నుండి అభివృద్ధి పనుల విషయంలో స్వీయ పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఏలూరు నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణాల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పారు. ఇందుకోసం నగరపాలక సంస్థకు ఉన్న క్వాలిటీ కంట్రోల్ విభాగం తరచుగా రోడ్ల నిర్మాణాల విషయంలో నాణ్యతను పరిశీలించిన తర్వాతే ధ్రువీకరణ జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇందులో భాగంగానే త్వరలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు చెప్పారు. పంపుల చెరువు వద్ద గల గుడ్ షెడ్లో ఎప్పటి నుండో మరమ్మతులకు నోచుకోని వాహనాలను సిద్ధం చేయించి పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగిస్తున్నట్లు చెప్పారు.

ఆయిల్ వినియోగంలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఉండేందుకు జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ట్రాకర్ను సైతం అమర్చనున్నట్లు స్పష్టం చేశారు. ఏలూరు నగరాన్ని సుందరకరించడానికి ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను సమన్వయ పరచుకుంటూ ముందుకు సాగనున్నట్లు కమిషనర్ భాను ప్రతాప్ స్పష్టం చేశారు

పొట్టేలు సుబ్బారావు మృతి కళారంగానికి తీరనిలోటు

విశాలాంధ్ర-టి నరసాపురం: బొర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ బుర్రకథ కళాకారుడు పొట్టేలు సుబ్బారావు మృతి కళారంగానికి తీరనిలోటని ఏపీ జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందిన సుబ్బారావు మృతికి ఏపీ ప్రజానాట్యమండలి సీనియర్ బుర్రకథ కళాకారుడు సబ్బి కనకారావు, ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ సీనియర్ బుర్రకథ కళాకారుడు టీవీఎస్ రాజు, ప్రముఖ బుర్రకథ కళాకారుడలు వీరమల్ల సత్యనారాయణ, బచ్చు నందకుమార్ లు సంతాపం తెలిపారు. బొర్రంపాలెం శ్రీ సరస్వతి బుర్రకథ బృందంలో సుదీర్ఘకాలం రాజకీయ వంతగా పదుల సంఖ్యలో బుర్రకథ ప్రదర్శనలు చేసారని వారు తెలిపారు.

పశువుల సంరక్షణకు గోకులం షెడ్లు

విశాలాంధ్ర-లింగపాలెం: పశువుల సంరక్షణకు గోకులం పథకంలో మంజూరైన షెడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని చింతలపూడి సబ్ డివిజన్ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ లింగయ్య రైతులకు సూచించారు. వీటి నిర్మాణంపై కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.పశువుల పెంపకపుదారులు వీటి నిర్మాణాన్ని పది రోజుల్లోపూర్తి చేయాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటించాలని సహాయ సంచాలకులు తెలిపారు.సబ్ డివిజన్ పరిధిలోని చింతలపూడి, టీ. నర్సాపురం, లింగపాలెం, కే.కోట, చింతలపూడి మండలాల్లో150 గోకులం షెడ్లు మంజూరయ్యాయని వీటి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని దీనికి లబ్ధిదారులు సహకరించాలని కోరారు. లింగపాలెం, ఆశన్నగూడెం, పుప్పాలవారిగూడెం, టి.సి. హెచ్.ఆర్ పాలెంలో పర్యటించి వీటి నిర్మాణాలను పరిశీలించారు. పశువుల సంరక్షణ పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని షెడ్ల నిర్మాణానికి ఎన్ఆర్.జి.ఎస్ నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.10శాతం మాత్రమే లబ్ధిదారులు ఖర్చు పెట్టాలని, 90 శాతం ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ఈయనతో పాటు లింగపాలెం పశువైద్యాధికారి మహేష్, సచివాలయ విటర్నరీ ఉద్యోగులు ఉన్నారు.

మహిళా సమాఖ్య జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఏలూరు: ఈనెల 6,7,8,తేదీలలో ఢిల్లీలో జరిగే మహిళా సమాఖ్య జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వరక శ్యామల, మన్నవ యామిని

బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశంలో నేడు మహిళలపై దాడులు,హత్యలు,అత్యాచారాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగు తున్న దాడులను అరికట్టడంలో పాలకపక్షాలు పూర్తిగా విఫల మయ్యాయని అన్నారు. సమాజంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళా రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన చట్టాలు రూపొందించేలా ఈ జాతీయ మహాసభలలో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ప్రతి మహిళా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళా సమస్యల పరిష్కారానికి మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు సబ్ ట్రెజరీ పరిధిలోని పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరుజిల్లా ట్రెజరీ ఉపసంచాలకులు టి.కృష్ణ తెలిపారు. కైకలూరు సబ్ ట్రెజరీ పరిధిలోని పెన్షనర్ల సమస్యలు, వారి అవసరాలు తెలుసుకుని సత్వర

పరిష్కారానికి కైకలూరు ట్రెజరీ కార్యాలయంలో బుధవారం కైకలూరు పెన్షన్ల అసోసియేషన్,కైకలూరు ట్రెజరీ అధికారులతో వారి సమక్షంలో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు కృష్ణ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను తక్ష ణమే పరిష్కరించేందుకు ఈకార్యక్రమం నిర్వహించినట్టు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు పెన్షనర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ సిసి బి.వెంకటేశ్వరరావు, కైకలూరు ఎస్‌టిఓ బి.మురళీకృష్ణ, ఎంఎస్‌డి బి ప్రసాద్,కె.హనుమంత రావు, వి.లక్ష్మీనారాయణ, కే.ఉదయరత్నం పాల్గొన్నారు. పెన్షనర్ల తరపున సిహెచ్ వీరాస్వామి, కమ్మిలి వెంకట సుబ్బారావు, సిహెచ్ వీరాస్వామి, కె.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైన్లు పూడికకు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రామాలలోని డ్రైన్లను పూడిక తీసేందుకు ప్రత్యేక డ్రైవ్ లింగపాలెం మండలంలోని ప్రతి పంచాయతీలో నిర్వహి స్తున్నామని మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్ తెలిపారు. లింగపాలెం మండలం లోని అన్ని పంచాయతీలలో డ్రైన్లను పూడికతీసే పనులు బుధవారం చేపట్టారు.డ్రైన్లు పూడిక పడటం వల్ల అపరిశుభ్రత ఏర్పడుతుందని దీనివల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అటువంటి పరిస్థితులు లేకుండా చూసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని విస్తరణ అధికారి తెలిపారు.

భర్త పెన్షన్ భార్యకు ఇచ్చే సదుపాయం

విశాలాంధ్ర-లింగపాలెం: పెన్షన్ తీసుకునే భర్త మృతి చెందితే భర్తకు వచ్చే పెన్షన్ భార్యకు ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు ఎంపీడీవో వాణి తెలిపారు.గతంలో ఇటువంటి సంఘటన జరిగితే పెన్షన్ పొందేందుకు సమయం పట్టేదని ఇకపై అటువంటి పరిస్థితి లేకుండా వెంటనే పెన్షన్ ఇచ్చే సదుపాయం కల్పించినట్లు ఈమె తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కుక్కునూరులో స్వల్పంగా భూకంపం

విశాలాంధ్ర-కుక్కునూరు: మండలంలో పలుచోట్ల బుధవారం స్వల్పంగా భూకంపం సంభవించింది. ఉదయం 7 గంటల నుంచి పలు చోట్ల భూమి కుదిపేసింది.దీనిని గమనించిన పలువురు ఇళ్లల్లోంచి బయటకు భయంతో పరుగులు తీశారు. ఇంట్లో సామాగ్రి కూడా స్వల్పంగా కదిలినట్టు ప్రజలు చెబుతున్నారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో భూప్రకంపనలు సంభవించడం ఇదే తొలిసారి అని పెద్దలు చెబుతున్నారు.

అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సు శిక్షణకు దరఖాస్తుల స్వీకారం

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాలను అభివృద్ధిచేసి మెరుగైన అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలో స్కిల్ హబ్ ద్వారా ప్రభుత్వ ఐటిఐ కళాశాల, సత్రంపాడులో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుకు స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించినట్లు గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ పి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అర్హత, ఆసక్తి వున్న అభ్యర్థుల నుండి ఈ నెల 8వ తేదీ వరకు అప్లికేషన్స్ స్వీకరించబడతా యన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పించేందుకు కొన్ని పరిశ్రమల యాజమాన్యాలతో ఐటిఐ కాలేజి ఒప్పందం చేసుకుందన్నారు. పదవ తరగతి, ఆపైన చదువుకున్న ఖాళీగా వున్న అభ్యర్థులు అర్హులు. వయసు 30 సంవత్సరాలలోపు వుండాలన్నారు. 10వ తరగతి సర్టిఫికేట్,ఆధార్ కార్డు నకలుతో రిజిస్ట్రేషన్ చేయబడునన్నారు. ఇతర వివరాలకు - 8978524022 సంప్రదించవలసిందిగా కోరారు.

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ వాడకం తప్పనిసరి అని ఏలూరు ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు

ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. బుధవారం ఏలూరులోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సిఐ లక్ష్మణరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకాన్ని తప్పనిసరి చేస్తూ ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు వివరిం చారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో సిబ్బందితో క్రమబద్ధీకరిస్తూ వాహనాలు నిలుపుదల లేకుండా చూస్తున్నామన్నారు. మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వడం వల్ల వారితో పాటు వారి తల్లిదండ్రులు కూడా చట్ట ప్రకారం ఇబ్బందులకు గురవడంతో పాటు వారి వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, ఆర్ఎస్ఐ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 90.68 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో 90.68 కోట్ల రూపాయల విలువైన 39425.600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4743 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి తెలిపారు. ఆ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

2023-24 ఖరీఫ్ పంట కాలంలో ఉంగుటూరు మండలంలో 5,550 మంది రైతుల నుండి 95.97 కోట్ల రూపాయలు విలువైన 43959.800 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామన్నారు. అక్కుపల్లి గోకవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. కైకరం గ్రామంలోని రైతు సేవా కేంద్రము లో 90% ధాన్యం కొనుగోలు చేసి రైస్ బిల్లుకు పంపించామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై బానర్లు, కరపత్రాల ద్వారాను, రైతు సదస్సుల ద్వారా అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా 136 వందే భారత్ రైళ్ల సేవలు

- కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, సమాచారం, ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: దేశ వ్యాప్తంగా 136 వందే భారత్ రైళ్ల సేవలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ, సమాచారం, ప్రసారాలు, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్ సభలో ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. వంద వందే భారత్ రైళ్ల టెండర్ ప్రక్రియ రద్దు వెనుక కారణాలేంటని, టెండర్లు రద్దు చేయడం వల్ల 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన దేశీయ రైలు పరిశ్రమ అభివృద్ధిపై ప్రభావం చూపుతుందా అని ఎంపీ ప్రశ్నించారు. టెండర్లు రద్దు చేయడం వల్ల కొత్త రైళ్ల సేకరణలో మరింత జాప్యం,అడ్డంకులు ఏర్పడకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని ఎంపీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రయాణీకులకు మెరుగైన ప్రయాణం, అనుభవాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో భారతీయ రైల్వే తొలిసారిగా దేశీయంగా తయారు చేసిన సెమీ-హై స్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. ఆధునిక కోచ్‌లు,అధునాతన భద్రతా లక్షణాలు, ప్రయాణీకుల సౌకర్యాలతో 2024 నవంబర్ 21 నాటికి భారతీయ రైల్వేల బ్రాడ్ గేజ్ (బి.జి.) ఎలక్ట్రిఫైడ్ నెట్‌వర్క్‌లో 136 వందే భారత్ రైలు సేవలు అందుబాటులో ఉన్నాయని, వందే భారత్ చైర్ కార్ రేక్‌ల తయారీ పురోగతిలో ఉందని బదులిచ్చారు.

ప్రజాదర్బార్‌లో ప్రోటోకాల్ ఉల్లంఘన

- నేరారోపణల వ్యక్తి హల్‌చల్
- వేదికపై నుంచి వెళ్లిపోయిన తహసీల్దారు

విశాలాంధ్ర-చాట్రాయి : ప్రభుత్వాలు మారినా...పాలకులు మారినా...పరిపాలనా తీరూ, పెత్తందారీ విధానమూ మారలేదు..అర్హత లేని వ్యక్తులు అందలం ఎక్కడం తగ్గలేదు...నూజివీడు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రి సారథి ప్రత్యేకంగా నాలుగు మండలాల్లో ఏర్పాటు చేయించిన ప్రజాదర్బార్ అధికారుల సభలో నేరారోపణలు ఎదుర్కొంటున్న, సాక్షాత్తూ తహసీల్దారును బెదిరిస్తున్నారని ముద్ర పడిన ఓ వ్యక్తి చాట్రాయిలో సరాసరి ప్రజావేదిక పైకి వచ్చి కూర్చున్నారు. అంతటితో ఆగకుండా సమస్యలపై అర్జీలు స్వీకరించే కౌంటర్ల వద్దకు వెళ్లి పెత్తనం చేయడం, వేదిక పైన ఫోటోలు తీయించు కోవడంతో అసహనానికి గురైన చాట్రాయి తహసీల్దారు ప్రశాంతి తనకు ఏదో ముఖ్యమైన పని ఉందంటూ వేదికదిగి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. గడచిన రెండు రోజులుగా చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో సారథే వారధి గా ప్రజా సమస్యల వేదిక పేరుతో మండల అధికారులు అందరూ మండల పరిషత్ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్నారు. బుధవారం చీపురుగూడెం గ్రామానికి చెందిన బొట్టు లక్ష్మణరావు అధికారులపై పెత్తనం చెలాయిస్తూ వేదిక పైన ఫోటోలు తీయించుకోవడం, వేదిక పైన కూర్చోవడంతో అసహనానికి గురైన తహసీల్దార్ వెళ్లిపోయిన సంఘటన చోటు చేసుకుంది. అసలు ఇక్కడి వేదిక పై ప్రోటోకాల్ వుందా? , వేదికపై ఎవరు కూర్చోవాలి....? అని ఇన్ చార్జి ఎంపిడీఓ ను విశాలాంధ్ర ప్రశ్నించగా.. ఆమె వివరణ ఇస్తూ అధికారులు కూర్చుంటారని అన్నారు. మీ పక్కన కూర్చున్న బొట్టు లక్ష్మణరావు ఏ అర్హతతో కూర్చున్నారు?, దానికి ఉన్న నియమ నిబంధనలు ఏమిటి చెప్పండి అని ప్రశ్నించగా ఆమె స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయారు. టీడీపీ అధికారంలో ఉన్నా, వైసీపీ అధికారంలో ఉన్నా చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో అప్రజాస్వామిక పరిపాలన విధానం, పెత్తందారీ పరిపాలన విధానం ఏ మాత్రం మారలేదు అనడానికి ఈ ఘటన నిదర్శనంగా మారింది.

పనిభారం తగ్గించండి: పంచాయతీ కార్యదర్శుల వినతి

విశాలాంధ్ర - గణపవరం: పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని కోరుతూ గణపవరం మండలం కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఆర్. బేబీ శ్రీలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పని భారం తగ్గించాలని ఒక్కొక్క కార్యదర్శి కి రెండు లేక మూడు గ్రామపంచాయతీలు ఇన్‌ఛార్జులుగా పనిచేయడం జరుగుతుందని ఆ పని భారాన్ని తగ్గించి ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క కార్యదర్శిని నియమించాలని కార్య దర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు గణపవరం గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1 దార్ల శివరాం ప్రసాద్, మండల కార్యదర్శుల అధ్యక్షులు ఎన్ వి ఎస్ నాగేంద్ర కుమార్, అసోసియేట్ అధ్యక్షులు దైవాల రామాంజ నేయులు, ఉపాధ్యక్షులు సిహెచ్ బాబు, జనరల్ సెక్రెటరీ ఎం. బుజ్జమ్మ, కోశాధికారి ఎ.భాస్కర్, మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

చెట్ల విలువపై సర్వే

విశాలాంధ్ర-కుక్కునూరు: పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతమైన కుక్కునూరు మండలంలో పునరావాస ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో మండలంలో గల్లంతైన ఇళ్ళల్లోని చెట్ల వివరాల పై మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కదలిక వచ్చింది. కుక్కునూరు ఏ బ్లాక్ లో గల్లంతైన 99, కివ్వాక గ్రామంలో 101 ఇళ్ళ జాబితాలో చెట్ల కొలతలు,వాటి విలువపై బుధవారం కుక్కునూరు ఫారెస్ట్ అధికారులు సర్వే చేపట్టారు.

టిడ్కో ఇళ్ల నిర్మాణం పునః ప్రారంభించాలి

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం పెంకుళ్ళపాడులో నాడు తెలుగుదేశం ప్రభుత్వం నిర్మాణం చేసిన ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళను,వాటి నిర్మాణపు పనులను, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

ఎక్కడి పనులను అక్కడే నిలిపి వేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం విజయవాడలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణను కలిశారు. మిగిలిన ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళ పనులు పునఃప్రారంభించాలని కోరారు. వినతి పత్రం అందజేశారు.

పశువుల షెడ్ల నిర్మాణం నాణ్యతతో ఉండాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు : పశువుల షెడ్డులు నిర్మాణం నాణ్యత లో రైతులు రాజీ పడవద్దని ఉంగుటూరు ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో

నిర్మాణంలో ఉన్న పశువుల షెడ్డు లను ఎంపీడీవో బుధవారం పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడి నిర్మాణాలను వేగంగా నిర్మించుకుని పూర్తి చేస్తే త్వరలో బిల్లులు మంజూరు అవుతాయన్నారు. మండలంలోని యర్రమిల్లిపాడు,గొల్లగూడెం రామచంద్రపురం, నల్లమాడు, గోపీనాథ్ పట్నం, చేబ్రోలు తదితర గ్రామాలను పరిశీలించి ఆ గ్రామాల్లో వివిధ దశలో ఉన్న పశువుల షెడ్ల నిర్మాణాలను పరిశీలించారు. పశు వైద్యాధికారి డాక్టర్ కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మండలంలో పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో బుధవారం ఉదయం భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉదయం సుమారు 7: 28 నిమిషాల సమయంలో భూమి ఒక్కసారిగా తిరిగినట్లు అనిపించింది. భూ ప్రకంపనలు గుర్తించిన టి నరసాపురంలో కొందరు భయంతో ఇంట్లోనుంచి బయటకు పరుగులు తీసినట్లు స్థానికులు చెబుతున్నారు. టి నరసాపురం ప్రధాన సెంటర్లో భూమి ఊగినట్లు దృశ్యాలు సిసికెమెరాలో కూడా నమోదైనట్లు స్థానికులు చెబుతున్నారు. కొందరు గుర్తించలేక పోయినప్పటికీ పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వార్త విన్న తర్వాత గ్రహించిన కొందరు ఆందోళనకు గురయ్యారు. మారుమూల ప్రాంతాల్లో కూడా ఇటువంటి భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం ఒక్క సారిగా చర్చనీయాశమైంది.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉభయగోదావరి జిల్లా టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ కేంద్రమైన ఉంగుటూరు హైస్కూల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల డీటీ ఎస్ పోతురాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4

వరకు ఓటు హక్కు వినియోగించు కోవచ్చు నన్నారు. 69 మంది ఓటు హక్కును వినియోగించు కుంటారన్నారు.

షష్టి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర - బిక్కవోలు : రాష్ట్ర వ్యాప్తంగా ఖ్యాతి గాం చిన బిక్కవోలు షష్టి మహో త్సవ కార్యక్రమాలు శుక్ర వారం ప్రారంభంకానున్నా యి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ బుధవారం షష్టి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులు ఇబ్బంది కలగకుండా ఉండేలా పలు సూచనలు కమిటీకి, సిబ్బం దికి అందించి, అపమత్తంగా ఉండాలని తెలిపారు. కమిటీ, భక్తులు సహక రించా లని కోరారు. ఆలయ ఈవో రామలింగ భాస్కర్, ఉత్సవ కమిటీ చైర్మన్ వాసు అయనను సత్కరించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో అడి షన ల్ ఎస్పీసుబ్బరాజు, డీఎస్పీభవ్యకిషోర్, అనపర్తి సిఐ సుమంత్, ఎస్సై పాల్గొన్నారు.

పాడి గేదెల అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం రూరల్ : రైతులు వ్యవసాయం తో పాటు పాడి గేదల అభివృద్ధి పై దృష్టిని సారించి వ్యవ సాయం చేస్తే మంచి ఫలితాలు సాధ్యమవు తాయని పశువైద్యులు డా.పి.వెంకట్రావు అన్నారు. బుధవారం రాజమహేం ద్ర వరం మండలం రాజవోలు గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కాంప్‌లో భాగంగా ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెం దిన వ్యవసాయ కళాశాల, రాజమండ్రి అసోసియేట్ డీన్ డా.డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా రాజ వోలు గ్రామంలో ఆరవ రోజు పశు వైద్య శిబిరం, పెరటి తోటల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఇంచార్జ్ డా. సిహెచ్ సునీత, డా. సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. పశు వైద్యులు డా.పి. వెంకట్రావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను కూడా పెంచుకున్నట్లయితే మంచి దిగుబడితో పాటు ఆశించిన మేర ఫలితాలు సాధ్యమవుతాయి అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, హార్టికల్చర్ సిహెచ్.సునీత మాట్లాడుతూ పెరటి తోట పెంపకం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు లో గ్రామస్తులకు పెరటి తోటల పెం పకం ద్వార సేంద్రియ కూరగాయలను ఇంటి వద్దనే ఏ విధంగా పండిం చాలని అంశాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహం, అధిక రక్తపోటుపై అవగాహన

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం : జిల్లాలో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అద నపు వైద్యాధికారి డా. ఎన్. వసుంధర సూచిం చారు. బుధవారం స్థాని క లాలాచెరువు -1, దీవాన్ చెరువు -2 లోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంట ర్స్‌ను జిల్లా అదనపు వైద్యాధికారి డా. ఎన్.వసుంధర, సందర్శించి. ఎన్ సి డి - సిడి-3.0 సర్వే పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు గురించి ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. పర్యటనలో భాగంగా రికార్డులు, రిపోర్టులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అభివృద్ధి పథంలో కోరుపల్లి

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం కోరుపల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి పను లు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ గుత్తుల నాగలక్ష్మి తెలిపారు. కోరుపల్లిలోని వైఎస్ఆర్ కాల నుండి పెండ్యాల వైఎస్ఆర్ కాలనీ మార్గం రహదారికి అనువుగా లేకుండా చెట్లు పుట్టలతో నిండు కొని అస్తవ్యస్తంగా మారింది. స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బం దులను గుర్తించిన సర్పంచ్ నాగలక్ష్మి వాటిని తొలగించి రహ దారిని ఏర్పాటు చేశారు. గ్రామంలో పుడుకపోయిన కచ్చ డ్రైన్లలో కూడుకున్న తొలగించి మురుగుపారే ఏర్పాట్లను చేయడంతో ప్రజల హర్షం వ్యక్తపరుస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, కందుల దుర్గేష్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు సర్పం చ్ నాగలక్ష్మి తెలిపారు. ఈ అభివృద్ధి పనులను కార్యదర్శి వెంకటేష్ పర్యవేక్షిస్తున్నారు.

మహిళలకు భద్రత కట్టుదిట్టం చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : మహిళా ఉద్యోగులు కార్మికులు పనిచేసే ప్రదేశాలలో మహిళలకు రాష్ట్రవ్యా ప్తంగా రక్షణ, భద్రత కట్టుదిట్టం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఈ మల్లిక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆమె మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మి కులను కలిసి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్న విష సంస్కృతి వలన మహిళలకు భద్రత, రక్షణ లేకుండా పోయిందని ఆమె ఆవేదన చెందారు. ప్రభుత్వంలోని అన్ని డిపార్ట్మెంట్లలోనూ పని ప్రదేశాలలో "ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ లు" ఏర్పాటు చేయాల్సిన అవసరం నేడు ఏర్పడిందని ఆమె అన్నారు. ఆమె వెంట ప్రగతిశీల మహిళా సంఘం,,ఆజౌ పట్టణ కార్యదర్శి సాయి తదితరులు ఉన్నారు.

త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా పనులను సత్వరమే చేపట్టాలి

విశాలాంధ్ర - కడియం : ప్రజలు ఎంతకాలం నుంచి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా కోసం ఎదురు చూస్తున్నారని గ్రామ సర్పంచ్ సతీష్ చంద్ర స్టాలిన్ తెలిపారు. కడియం మండలం జేగురుపాడు గ్రామసర్పంచ్ సతీష్ చంద్ర స్టాలిన్, ప్రముఖ కాంట్రాక్టర్ కంటి పూడి అమర్ నాథ్ ఎలక్ట్రికల్ ఎస్. సి తిలక్ కుమార్‌ను కలిసి జేగురుపాడు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు కష్టాల గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ చిన్నగాలి వేస్తే చాలు గ్రామం లో విద్యుత్ లైనులు తెగిపోయి కరెంట్ లేక ప్రజలు అవస్థలు పడేవారని, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ శాంక్షన్ కోసం గత ప్రభుత్వం హయాంలో కృషి చేసి విద్యుత్ సబ్‌స్టేషన్ జగనన్న కాలనీలో ప్రారంభించామన్నారు. కాని అక్కడనుండి జేగురుపాడు గ్రామానికి త్రీ పేస్ విద్యుత్ సరఫరా చెయ్యాలంటే ఒక కిలోమీటర్ మేరకు స్తం భాలు వేసి విద్యుత్ సరఫరా చేయవలసిఉందన్నారు.కానీ సుమారు ఎనిమిది నెలలు గడిచినా ఇంతవరకు లైన్ల నిర్మాణం పనులు ప్రారంభం కాలేదని, సత్వరమే ఈ కరెంటు పనులు చేపట్టాలని ఎస్‌సి తిలక్ కుమార్‌కు విజ్ఞప్తి చేసినట్టు స్టాలిన్ తెలియజేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేరాలి

విశాలాంధ్ర - రాజానగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులం దరికీ సంక్షేమ ఫలాలు చేరాలనీ, అందుకు విధేయుడుగా తమ పై పెట్టిన బాధ్య తలు నెరవేర్చాలని శాసనమండలి పోలి ట్ బ్యూరో సభ్యులు యనమల రామకృ ష్ణుడు అన్నారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామానికి చెందిన యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు(నాగు) కాకినాడ జిల్లా లోని తేటగుంటలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో యనమల రామకృష్ణుడును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు చెప్పారు. బత్తుల నాగు, తనకి పదవి రావడానికి ప్రధాన కారణం యనమల రామకృష్ణుడేనని, తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భం గా యనమల మాట్లాడుతూ బాధ్యతగల పదవికి వచ్చావనీ, అందరి మన్ననలు పొందుతూ ముందుకు వెళ్లాలని సూచించారు. నాగు వెంట ఎన్డీఏ కూటమి నాయకులు గెలం శ్రీనివాస రావు, నక్కు గోవింద్, మందాల గోవింద్,లొల్ల రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర- దేవరపల్లి : స్థానిక మండల పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ రాజ్యలక్ష్మి బుధవారం పరిశీ లిం చారు. ఎమ్మెల్సీ ఓటింగ్కు ఐదో తేదీ గురువారం ఉదయం 8 గంటల నుం డి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం సమీపంలో 144 సెక్షన్ విధించినట్లు ఆమె తెలిపారు.

లుమరిసే ప్రైవేట్ లిమిటెడ్‌లో అప్రెంటిస్ శిక్షణకు దరఖాస్తులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ఐటిఐలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు లుమరిసే ప్రైవేట్ లిమిటెడ్ రావుల పాలెంలో అప్రెంటిస్ శిక్షణ కోసం దరఖాస్తులు కోరడమైనది. ఈ కంపెనీలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ ట్రేడులలో అర్హత కలిగిన అభ్యర్థులకు అవ కాశాలు ఉన్నాయి, కావున ఆశక్తి గల అభ్యర్థులు ఈ నెల 7వ తేదీన ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ ఐటిఐ, రాజ మహేంద్రవరంలో తమ దఖాస్తులను ఐటిఐ ఉత్తీర్ణత సర్టిఫికెట్ కాపీలతో హాజరుకాగలరని ప్రిన్సి పాల్ ఎల్ఆర్ఆర్. క్రిష్ణన్, బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - గోపాలపురం : నేడు జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసిస్టెంట్ ఎన్ని కల రిటర్నింగ్ అధికారి అజయ్‌బాబు తెలిపారు. ఈ సంద ర్భంగా ఏఆర్ఓ అజయ్‌బాబు మాట్లాడుతూ మండల పరి షత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్ర నెంబర్ 74లో ఓట్లు వేసేందుకు వచ్చిన వారికి ఏర్పాట్లు పూర్తిచే శామని తెలి పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు ఏర్పాట్లు చేయాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎన్నికల డిటి విశ్వేశ్వరరావు తాళ్లపూడి పోలింగ్ ఆఫీసర్ మేరీ కిరణ్ రూట్ ఆఫీసర్ క్వార్టర్ రాజు ఎస్సై కే సతీష్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నేతలకు ఎమ్మెల్యే సత్కారం

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గంలో బీజెపి సభ్య త్వాలు, బూత్ కమిటీలు పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన పలువురు నేతలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,మండల బిజెపి రిటర్నింగ్ హారిక సత్కరించారు.బుధవారం రామవరం లో పార్టీ నేతలు బుల్లిరెడ్డి,తేతల అయ్యప్ప రెడ్డి, రాజు, నవీన్, ఉమారెడ్డి, కర్రి వెంకటరెడ్డి,మణి, కృష్ణారెడ్డి, తిరుపతి రావును ఎమ్మెల్యే నల్లమిల్లి, హారిక సత్కరించి అభినందించారు. అనం తరం రామవరం, కుతుకులూరు, పెదపర్తి గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులను ప్రకటించి వారిని కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు తాడి గంగిరెడ్డి, బుల్లి రెడ్డి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గైట్ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - రాజానగరం : తమ కళాశాలలో విద్యార్థులకు వికసిత్ భారత్ పేరిట క్విజ్ పోటీలు నిర్వహిం చామని గైట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెల్లి మాధవి అన్నారు. జాతీయ యువజనోత్సవంలో భాగంగా బుధవారం ఆన్లైన్ లో వివిధ అంశాలపై క్విజ్ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఎన్ఎస్ఎస్ పివో కాళీ కృష్ణ మాట్లాడుతూ జాతీయ యువజనోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సుమా రు 50 మంది విద్యార్థులు పోటీలకు హాజరైనట్టు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఓడి సిహెచ్ వెంకటేశ్వర్లు, ఏవో బిహెచ్ ఎస్ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేలా అభ్యర్థులు సహకరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక సంబంధించి బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 5, గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని ఆయన కోరారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గురువారం ఉదయం 8:00గంటల నుంచి సాయంత్రం 04:00 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 16, 737 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఇందుకు 116 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు. ఉమ్మడి తూర్పుగోదా వరి, పశ్చిమగోదావరి జిల్లాల రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద నేడు ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సిబ్బందికి సామగ్రి పంపిణీ ప్రారంభమైయిందన్నారు.

పోలింగ్ ముగిసిన అనంతరం కాకినాడ జేఎన్టీయూ డా బీఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి, భద్రపరచనున్నట్టు ఆయన తెలిపారు. డిసెంబర్ 9న జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు 7వ తేదీలోపు సమర్పించాలని ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు సూచించారు. సమావేశంలో అభ్యర్థులు గంధం నారాయణరావు, కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్, నామన వెంక టలక్ష్మి, బోర్రా గోపి మూర్తి తరపున సాధారణ ఏజెంట్ పలివెల వీర బాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి టీడీ డీ నాగార్జున, కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్‌జగన్నాథం ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

దేశ రక్షణలో నౌకాదళం కీలకం

నేవీ ముఖ్య మాజీ అధికారి ఎం బుచ్చయ్య

విశాలాంధ్ర - కాకినాడ : దేశ రక్షణలో సముద్ర సంగమాలను సురక్షితం చేయడంతో పాటు ఓడ రేవుల సందర్శనలు, మానవతా విపత్తు ఉపశమనం వంటి వాటితో దేశం అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నౌకదళం కీలక పాత్ర పోషిస్తుందని నేవీ ముఖ్య మాజీ అధికారి ఎం బుచ్చయ్య పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నావికాదళ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో మన దేశ నావికాదళం విజయాల చిహ్నంగా డిసెంబర్ 4న నౌకాదళ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. నేవీ విశ్రాంతి అధికారి సిఆర్‌సి ప్రసాద్ మాట్లాడుతూ దేశం బలంగా ఉండాలంటే సురక్షితమైన సముద్రాలు, సముద్ర తీరాలు ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఎం బుచ్చయ్య, సిఆర్‌సి ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ నగేష్, ప్రసాద్ నాయుడు, శిరీష పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, ఆన్ లైన్ మోసాల లింక్‌లను ఓపెన్ చేయవద్దని జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ సూచించారు. మండలంలోని సోమ వరం జెడ్పీ హైస్కూల్లో బుధవారం మహిళా ఎవేర్నెస్ ప్రోగ్రాం, సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై సతీష్ అధ్యక్షతన నిర్వహించగా, సీఐ హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రమా దాల నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాంతారావు, విద్యా కమిటీ చైర్మన్ సత్య నారాయణ, టీచర్స్ శంకర్, రాంబాబు సుబ్రహ్మణ్యం, గౌరీ దేవి, పి శ్రీనివాస్ మహిళా పోలీస్ పుష్ప పాల్గొన్నారు. **ఆన్లైన్ గేమ్స్ జోలికి వెళితే అనర్థాలు :** ఆన్లైన్ గేమ్స్ జోలికి వెళితే అనర్థాలు భారిన పడతారని సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక సాహితి పబ్లిక్ స్కూల్లో సైబర్ క్రైమ్, మహిళా రక్షక్ అవేర్నెస్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తు పదార్థాలు, మత్తు పానీయాల జోలికి వెళ్ళకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి పబ్లిక్ స్కూల్ అధినేత డి కృష్ణవర్మ, ఎస్ఐ రఘునాథరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్యలో "ఫోరెన్సిక్స్" మ్యాగజైన్ మూడో సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య ఫోరెన్సిక్ సైన్స్ కాలేజ్, సూరంపాలెం వారు రూపొందించిన భారతదేశపు మొట్టమొదటి ఫోరెన్సిక్ సైన్స్ ఆధారిత ద్వైమాసిక పత్రిక ఫోరెన్సిక్స్ మూడవ సంచికను పెద్దాపురం డిఎస్‌పి డి శ్రీహరి రాజు ప్రారంభించారు. ఫోరెన్సిక్ అవగాహనను పెంపొం దించడంలో మ్యాగజైన్ కీలక పాత్రను హైలైట్ చేస్తూ శ్రీహరి రాజు తన అభినందనలను తెలియజేసారు. భవిష్యత్ ఎడిషన్‌లకు, చట్ట అమలు మరియు మ్యాగజైన్ మధ్య సహకారానికి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ టెక్నిక్‌లు మరియు కేస్ స్టడీస్‌లో విలువైన అంతర్దృష్టులను అందించినందుకు పత్రిక జాతీయ గుర్తిం పును పొందుతూనే ఉంది. ఈ కొత్త ఎడిషన్ మునుపటి సంచికలకు వచ్చిన అద్భుతమైన స్పందనను అనుస రిస్తోందని కళాశాల ప్రిన్సిపల్ విలాస్ అనిల్ చవాన్ తెలియజేసారు. ఈ ఆవిష్కరణలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వ రావు, హెచ్‌ఓడీ ఉదయనాథ్, దర్శన్ మురళి పాల్గొన్నారు.

సబ్‌ట్రెజరీ కార్యాలయంలో విశ్రాంతి ఉద్యోగుల సమావేశం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : విశ్రాంతి ఉద్యోగులు విధిగా తమ లైఫ్ సర్టిఫికెట్లను 2025 ఫిబ్రవరి నెలాఖరులోగా ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని సబ్ ట్రెజరీ అధికారి ఎండి సలీం ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్తిపాడు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏలేశ్వరం మండలం విశ్రాంతి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ దారులు తమ పెన్షన్లను బ్యాంకు ద్వారా పొందేందుకు తప్పనిసరిగా తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి 1, 2025వ తేదీ నుండి ఫిబ్రవరి 28, 2025వ తేదీలోగా తమ కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ మాస్టారు, చిన్నప్రగడ సత్య గాంధీ, మజ్జితాతారావు, పి జోగురాజు, వెదురుపాక నారాయణరావు, గొడతా రామచంద్రరావు, వి పుల్లయ్య, సిహెచ్ రేవతి ఉన్నారు.

నాస్ పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయో గణించడానికి జరిగిన నాస్ (నేషనల్ అచీవ్ మెంట్ సర్వే-2024) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖాధికారులు పివి ప్రసాదరావు, పాచ్చా సాహెబ్ అన్నారు. మండలంలో ఉన్నత పాఠశాలలు పేరవరం ఉచ్చిలి, మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాల, మహర్షి విద్యానికేతన్ ఆత్రేయపురం, ఆదిత్య ఉన్నత పాఠశాల, అంకంపాలెంలో ఈ నాస్ పరీక్షలు నిర్వహించామని వారు అన్నారు. మండలంలో ఈ పరీక్షలు 3,6,9 తరగతుల నుండి బాలురు 69, బాలికలు 81, మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రావులపాలెం విద్యార్థులు, ఇతర అబ్జర్వర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారన్నారు.

సంక్రాంతికి పడవల పోటీలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని పడవుల పోటీలు నిర్వహించడానికి కొత్తపేట ఆర్డీఓ శ్రీకర్ సంక్రాంతికి తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరరావు. ఎంపీడీవో బికెఎస్ఎస్ వెంకట్ రమణ, ఎస్సై ఎస్ రాము, ఆంధ్రప్రదేశ్ టూరిజం ఏడి రంగారావు, ఆర్ అండ్ బిడి రాజేంద్రప్రసాద్, ఇరిగేషన్ ఏఈ మాధవ సాయి ప్రసన్న, ఆర్ఐ భాను. వీఆర్వో పరంజ్యోతి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు.

కొండయ్య కుటుంబానికి నెహ్రూ పరామర్శ

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) తల్లి సూర్యకాంతం ఇటీవల మృతి చెందారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం కందుల బాబ్జి ఇంటికి వెళ్లి సూర్యకాంతం చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి, బాబ్జిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గండేపల్లి, జగ్గంపేట మండలాల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సర్పంచ్ చిట్టిబాబు, రిటైర్డ్ ఎంఈఓ భాస్కర్ చౌదరి, వినయ్, వరప్రసాద్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమావేశం

విశాలాంధ్ర - కరప : స్థానిక చంద్రన్న సమావేశ మందిరము నందు కరప మండలంలోని 65 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించామని మండల విద్యాశాఖ అధికారిని కేబి కృష్ణవేణి తెలిపారు. పాఠశాలలలో మెగా పేరెంట్స్ మీటింగ్‌ని ఏర్పాటు చేసి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం, పిల్లల తల్లితండ్రులను పాఠశాలల్లో జరుగు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం అన్నింటి పైన ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండే విధంగా స్కూల్ డెవలప్మెంట్‌కు సహాయ సహకారాలు అందించే విధంగా, పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోంటామని కృష్ణవేణి తెలిపారు. ఈ సమావేశాలలో పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొనే విధంగా ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 పి సత్యనారాయణ, సీఆర్పీలు రాజు, సారాకుమారి, నాగలక్ష్మి కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రోశయ్య

విశాలాంధ్ర - జగ్గంపేట : చిరస్మరణీయుడు మాజీ సిఎం, మాజీ గవర్నర్ రోశయ్య అని రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు కొనియాడారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో రోశయ్య 3వ వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావుతో పాటు ఎంపిపి అత్తులూరి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోశయ్య ఆర్యవైశ్య కులంలో పుట్టి అత్యున్నత పదవులు అధిరోహించిన మహనీయుడని, 50 సంవత్సరాలకు పైగా రాజకీయాల్లో వివాద రహితుడిగా పనిచేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూర్చి పలువురితో ప్రశంసలు అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొండా సూకరాజు, కొత్త శివ రామ కృష్ణ, బొండా వీర సత్యనారాయణమూర్తి, మానేపల్లి వీర్రాజు గుప్తా, వి శివరామమూర్తి, బొండాడ జగన్నాథం, దారా శ్రీనివాస్, వి నాగసత్య, ఎస్ వెంకన్న బాబు, బి లక్ష్మీనారాయణ, బొలిశెట్టి శ్రీను, మాతం శెట్టి సాయిబాబా, వి గణేష్, వి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వెంకన్నాయుడుకు కన్నబాబు పరామర్శ



విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న ఆయనను మంగళవారం మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షులు కురసాల కన్నబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేసి వెంకన్నాయుడును పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

గ్యాస్ బండ పేలి టీ స్టాల్ దగ్ధం

రూ.3 లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర - కొత్తపల్లి : ఉప్పాడ పిఠాపురం రోడ్‌లో సురేష్ ఉప్పాడ శారీస్ పక్కన ఉన్న టీ ట్రెండ్ షాపు బుధవారం గ్యాస్ బండ ఫైర్ అవ్వడంతో దగ్ధమైంది. స్థానికులు పిఠాపురం అగ్నిమాపక సిబ్బందికి సమాచా రం ఇవ్వడంతో మంటలను అదుపు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఉద్దండు సత్తిబాబు ఉప్పాడలో షాప్ అద్దెకి తీసుకొని టీ ట్రెండ్ షాపు నిర్వహిస్తున్నాడని ఒకసారిగా గ్యాస్ ఫైర్ అవడంతో షాప్‌లో ఉన్న సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో సుమారు మూడు లక్షల పైబడి ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

అలయన్స్ సేవలు విస్తృత పరచాలి

విశాలాంధ్ర - కాకినాడ : అలయన్స్ సేవలు విస్తృతపర చాలని గ్రామస్థాయిలో కూడా క్లబ్బులు స్థాపించాలని సంస్థను మరింత బలోపేతం చేయాలని అలెన్సు క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ జిల్లా 106 గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు అధ్యక్షతన క్యాబినెట్ సమా వేశం జట్టి గ్రాండ్‌లో జరిగింది. గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లా డుతూ ఎక్కువ మందిని జీవితకాలపు సభ్యులుగా చేయాలని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ మాటూర్ శిరీష మాట్లాడుతూ మనం చేసే సేవా కార్యక్రమాలు మన మ్యాగజైన్సు న్యూస్ ఛానల్‌లోనూ వచ్చేటట్టు రిపోర్ట్స్ ఆర్‌సికి జెడ్‌సికి గవర్నర్‌కి అలాగే ఇంటర్నేషనల్‌కి పంపించాలని కోరారు. ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ బుచ్చిరామ్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కొయ్యన కుమారి, సౌత్ మల్టీ ఫుల్ జాయింట్ సెక్రెటరీ వరలక్ష్మి, ఆర్ సిస్ జెస్టిస్ దిలీప్ కుమార్, పూర్వ గవర్నర్ ముని రెడ్డి, కృష్ణ ప్రసాద్, గ్రంధి లలిత, భీమ, లీల పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

- వాహనం సీజ్
- ఇద్దరుపై కేసు నమోదు

విశాలాంధ్ర - కోరుకొండ : కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం గ్రామ సమీపంలో ప్రజాపంపిణీ బియ్యాన్ని(రేషన్ బియ్యం) కోరుకొండ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి కోరుకొండ ఎస్ఐ టి.శ్యామసుందర్ విశాలాంధ్రతో చరవాణి లో మాట్లా డుతూ రేషన్ బియ్యం అక్రమంగా వ్యాన్ లో తరలిస్తున్నారని సమాచారం రావడంతో తమ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా వాహనాలు తనిఖీలు చేపట్టామన్నారు. దీంతో కొత్తగా కొన్న టాటా ఎస్ వాహనంలో సుమారు మూడుటన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించామన్నారు. వెంటనే బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, వ్యాన్ సీజ్ చేసి వీటితో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు చెప్పారు. బియ్యం విలువ సుమారు ఒక లక్ష 38 వేల రూపాయలు ఉండగా, వాహనం ఖరీదు దాదాపు ఏడు లక్షలు ఉంటుందని తెలిపారు.

రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి ఈ నెల 6 నుండి రానున్న 2025 జనవరి8 వరకు రెవెన్యూ సదస్సులను గ్రామస్థాయిలో నిర్వహించ నున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. బుధవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ సదస్సుల నిర్వహణ విధివిధానాలు పట్ల జిల్లా కలెక్టర్లు, జిల్లా జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు డిసెంబరు 6 నుంచి జనవరి 8 వరకు నిర్వహిం చను న్నట్లు తెలిపారు. 22ఏ, ఫ్రీహోల్డ్, భూ ఆక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించనున్నారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి రుసుము వసూలు చేయరని ఆమె స్పష్టం చేశారు. వీలైనంత వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. భూ వివాదాల పరిష్కారమే ధ్యేయంగా ఈ సదస్సులు జరుగుతాయని ఆమె వెల్లడించారు. భూ వివాదాల పరిష్కారం కోసం ప్రజల నుంచి గ్రామ సభల ద్వారా వచ్చిన అభ్యర్థనలు, ఫిర్యాదులపై ప్రజలకు రసీదు అందించడం జరుగు తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో 431 గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సులలో తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొంటారన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణకు కృషి

విశాలాంధ్ర - అమలాపురం : సమాజంలోని ప్రతి స్థాయిలో వికలాంగుల హక్కులు, గౌరవం, శ్రేయస్సును ప్రోత్సహిం చడానికి అంతర్జాతీయ వికలాంగుల దినో త్సవం ప్రతి ఏటా డిసెంబర్ 3వ తేదీన నిర్వహిస్తామని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిణి కే మాధవి పేర్కొన్నారు. స్థానిక మండల పరిధిలో ఈదరపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న హరిమనో వికాస కేంద్రం (మాన సిక వికలాంగుల) ప్రత్యేక పాఠశాల)లో అంత ర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ కె మాధవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్లు పథకాలు అందిస్తుందని, సంస్థ అందించిన మందులను వీల్ చైర్లను దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేశారు. హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్ చేస్తున్న సేవలను గుర్తించి అభినందించారు. దివ్యాంగుల సమస్యలపై అవగాహన పెంపొందించ డానికి, వైకల్యాలున్న వ్యక్తుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం మద్ద తును సమీకరిం చడానికి డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహిస్తారన్నారు. ఐక్యరాజ్య సమితి వికలాంగుల ఉన్న తికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వైకల్యంతో ఉన్న వారిపై చిన్నచూపు చూపకుండా ప్రతి ఒక్కరూ బాధ్య తగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఎస్ రాజకుమార్, సిబ్బంది పి ఆనంద్, పి లోకేష్, వి బాబి, కె కోటి, ఆర్ శాంతకుమార్, రత్నం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల ఆవిష్కరణ, పర్యావరణ అనుకూల సుస్థిర వ్యవసాయానికి

సిఐఎల్, ఐఎఫ్ డీసీ భాగస్వామ్యం

విశాలాంధ్ర - కాకినాడ : భారతదేశంలోని ప్రముఖ అగ్రి-ఇన్‌పుట్ కంపెనీలలో ఒకటైన కోర మాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సిఐఎల్), యుఎస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన లాభాపేక్షలేని సంస్థ అయిన ఇంటర్నేషనల్ ఫెర్టిలైజర్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఐఎఫ్ డీసి)లు ఎరువుల అభివృద్ధిలో ఆవిష్కరణ మరియు స్థిరత్వాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక మాస్టర్ పరిశోధన ఒప్పందం పై సంతకం చేశాయి. పోషక సామర్థ్యాన్ని పెంపొందించడం, పంటల ఉత్పా దకతను మెరుగుపరచడం, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం లక్ష్యంగా నూతన ఎరువు లను పరిచయం చేయడం ద్వారా వ్యవసాయంలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించే దిశగా ఈ భాగస్వా మ్యం ఒక ముఖ్య మైన దశను సూచిస్తుంది. ఎరువుల పరిశోధన మరియు ఉత్పత్తి సాంకేతికతలలో ఐ ఎఫ్ డి సి యొక్క ప్రపంచ స్థాయి నైపుణ్యంతో సిఐఎల్ యొక్క విస్తృతమైన మార్కెట్ పరిధిని, అధునాతన ఆర్‌డి సౌకర్యాలను ఈ ఒప్పందం కలిసి తీసుకువస్తుంది.

భాగస్వామ్య పరంగా కీలకప్రాంతాలు : విశాఖపట్నం, ఐఐటి బాంబే, కోయంబత్తూరులో ఉన్న తమ మూడు అత్యాధునిక ఆర్‌డి కేంద్రాలలో నూతన, సమర్థవంతమైన ఎరువుల అభివృద్ధిని కోరమాండల్ ఇంటర్నేషనల్ చురుకుగా కొనసాగిస్తోంది. ఈ ప్రయత్నాలు భారత మార్కెట్‌కు వినూత్న పరి ష్కారాలను తీసుకురావడం, భూసారాన్ని పెంపొందించడం, ఉత్పాదకతను మెరుగుపరిచే అధునాతన ఉత్పత్తులతో రైతులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని, కోరమాండల్ ఇంటర్నే షనల్ లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్ శంకరసుబ్రమణియన్, ఐఎఫ్‌డిసి ప్రెసిడెంట్ హెంక్ వాన్ డుయిజ్న్ తెలిపారు.

అదృశ్యమైన యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - నల్లజర్ల : గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకట్ రాజు ఆదేశాల మేరకు నల్లజర్ల సీఐ ఆధ్వర్యంలో కాకినాడకు చెందిన ఎన్.ఆర్.డి.ఎఫ్ రెస్క్యూ టీం సహాయంతో బుధ వారం అదృశ్యమైన యువకుడి మృతదేహం కనుగొన్నారు. సోమవారం అదృశ్యమైన మర్రి నవీన్ కోసం మంగళవారం అంతా స్థానిక పోలీసు అధికారులు జాలర్ల సహాయంతో వెతికించినా ఫలితం దక్కలేదు. కాకినాడకు చెందిన ఎన్డీఆర్ఎఫ్ రంగప్రవేశం చేయడంతో బుధవారం సైబన్ వంతెన వద్ద నీటి అడుగున ఊసల మధ్య చిక్కుకున్న నవీన్ మృతదేహాన్ని ఎట్టకేలకు బయటకు తీశారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇంద్ర సర్వీస్ బస్సులకు ఆర్టీసీ రాయితీ

- ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబానా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : రాజ మహేంద్రవరం నుండి హైదరాబాద్‌కు వెళ్లే ప్రయా ణికులకు ఆర్టీసీ శు భవార్తను ప్రకటిం చింది. ఆర్టీసీకి చెందిన ఇంద్ర ఏసీ బస్సుల్లో ప్రత్యేక రాయితీని ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబానా విశాలాంధ్రతో బుధవారం చరవాణిలో మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం నుండి ప్రతిరోజు రాత్రి 9:00 గంటలకు హైదరాబాద్ బయలుదేరే ఇంద్ర ఏసి సర్వీసు బస్సులకు పది శాతం ప్రత్యేక రాయితీ కల్పించి నట్లు చెప్పారు. అలాగే హైదరాబాద్ నుండి రాత్రి 7:15 గంటలకు రాజమహేంద్రవరం బయలుదేరే ఇంద్ర ఏసి సర్వీసు బస్సుకి సైతం పది శాతం రాయితీ వరిస్తుం దన్నారు. ఈ అవకాశం డిసెంబర్ 31 వరకు మాత్రమే అమల్లో ఉంటుందని చెప్పారు.అదే విధంగా శనివారం ఆదివారం రోజుల్లో రాజమహేంద్ర వరం నుండి హైదరా బాద్ వెళ్ళు సర్వీసుకు, శుక్రవారం హైదరాబాద్ నుండి రాజమండ్రి వచ్చే సర్వీసుకు ఈ రాయితీ వర్తించదని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పజల హృదయాల్లో

చెరగని ముద్ర ఘంటసాల

విశాలాంధ్ర - తాళ్లరేవు : శతాబ్ది గాయ కుడు ఘంటసాల పేదరి కంలో జన్మించినా, సంగీ తం నేర్చుకోవాలనే పట్టు దలతో విజయనగరం సం గీత కళాశాలలో చేరి, పూట కూళ్ల ఇల్లు (పూటకో ఇంటి)లో భోజనం చేస్తూ పట్టుదలతో సంగీత సాధన చేసి విద్వాంసుడు అవ్వడమే కాకుండా తెలుగు ప్రజల హృదయాలతో పాటు ప్రపంచంలోని అనేక మంది హృద యాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రజా సంఘాల ఐక్యవేదిక టేకు మూడి ఈశ్వరరావు అన్నారు. తాళ్లరేవు ప్రజా సంఘాల భవనంలో పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రతినిధి గుత్తుల మల్లేశ్వరరావు అధ్యక్షతన ఘంట సాల జయంతి బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఘంట సాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని కళాకారులంతా ఘంటసాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజ లను సమాజాభివృద్ధి కార్యక్రమాలపై చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అవకాశాలు లేకపోయినా అనుకున్నది సాధించవచ్చని ఘంటసాల తన జీవితం ద్వారా తెలియజేశారని ఆస్ఫూర్తిని విద్యార్థులు అలవాటు చేసుకోవాలని ఎలిపే నాగేశ్వరరావు మాస్టారు తెలిపారు. ఘంట సాల పాటలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉండిపోతాయని విశ్రాంత ఉద్యో గుల సంఘం నాయకులు అత్తిలి బాబూరావు అన్నారు.

ఈ సందర్భంగా తాళ్లరేవు భజన మండలి సంఘం తరపున వాకపల్లి చిరంజీవి, హేమ సుందరరావు, వళ్ళు సత్తిబాబు ఘంటసాల పాటలుపాడి వీనుల విందుగా వినిపించారు. పేరూరి శ్రీనివాస్ సంగీతం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజబాబు, మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధి లోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాల కు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలియచేశారు. బుధ వారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వ హించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. డిసెంబరు 5 గురువారం (బ్యాలెట్ పద్ధతిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రా లకు తరలి వెళ్లడం జరిగిందనీ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన తదుపరి ఆయా పోలింగ్ సామాగ్రి ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసీప్షన్ కేంద్రానికి తరలించి, బ్యాలెట్ బాక్సు, ఇతర పత్రలు భద్రపరచనున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 9 వ తేదీన కాకినాడ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ మెటీరియల్ తరలింపును, సిబ్బంది , ఇతర అనుబంధ విధులను ఆర్డీవోలు ఆర్ కృష్ణనాయక్, రాణి సుస్మిత, అర్బన్ తహసిల్దార్ పాపారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ జి ఎల్ ఎస్ దేవి, డీటి శాస్త్రి ఇతర అధికారులు పర్యవేక్షణ చేశారు.

పేదల అభ్యున్నతికి పోరాడిన వ్యక్తి పరంజ్యోతి

విశాలాంధ్ర - ఆల మూరు : సమాజంలో దోపిడీకి వ్యతిరేకంగా పేద ల అభ్యున్నతే ధ్యేయంగా కామ్రేడ్ గుర్రాల పరం జ్యోతి పనిచేశారని ఐకెఎం ఎస్ నాయకుడు రంప జాన్ పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన బుధవారం మండలంలోని బడుగువానిలంక గ్రామంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో గుర్రాల పరంజ్యోతి 19వ వర్ధంతి సభ జరిగింది.ఆయన చిత్రపటానికి అభిమానులు, నాయకులు, రైతు కూలీలు పూలమాలలువేసి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించి సంతాపం తెలియ జేశారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో పలువురు వక్తలుగా హాజరై పరంజ్యోతి జరిపిన పోరాటాలను స్మరించుకున్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జె సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ నాయుడు, నాయకులు తూలూరి ప్రేమానందం, బుడుగు వెంకట్రావు, పోలు మాటి వెంకట్రావు, రేలంగి ఆదిలక్ష్మి, గరికిమిల్లు సుబ్బారావు, డబ్బా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి అభిమానుల సంబురాలు

విశాలాంధ్ర - రాజానగరం, సీతా నగరం : రాజానగరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంక టేష్ను ఏపీ ముఖ్య మంత్రి కార్యక్రమాలకు సమన్వ యకర్తగా నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా ఉత్తర్వులను బుధవారం జారీచేసింది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి కార్యక్ర మాలకు సమన్వయకర్తగా వ్యవహ రిస్తూ రాష్ట్ర మంత్రి హోదాను సక్రమంగా కేటాయిస్తూ ప్రోటోకాల్ నియ మించారు. దీంతో నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు, పెందుర్తి అభిమా నులు సంబరాలు చేసుకున్నారు. పెందుర్తి వెంకటేష్కి రాష్ట్ర మంత్రి ర్యాంక్ను కేటాయించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి వెంకటేష్ విలేఖరులతో మాట్లాడుతు తన భుజస్కందాలపై పెట్టిన బాధ్యతకు న్యాయం చేస్తామని చెప్పారు.తన పై ఉన్న నమ్మకంతో తనకు కల్పించిన క్యాబినెట్ హోదా కల్పించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, సోదరులు రాజేష్ లకు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం టీఎన్టీయుసి అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస రావు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఖండవల్లి లక్ష్మి,నాయకులు మల్లారపు సత్యానందం, మింగి లక్ష్మీనారాయణ, దొండపాటి లాజరు,పండు బ్రదర్స్, క్లస్టర్ ఇంచార్జ్ పరస శ్రీనివాస్, కొయ్య సామ్యూల్, సీతానగరం మండలం నుండి నాయకులు చిట్టూరి రంగారావు,పోలిన కృష్ణ, గద్దె సురేష్, తదితరులు భారీగా పాల్గొని పూలమాలలు వేసి, దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

ప్రతిభను పెంపొందించే లక్ష్యంగా 'యువఉత్సవ్'

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో యువత పాల్గొని తమ ప్రతి భను నిరూపించుకోవడానికి చక్కటి అవకాశం ఉం దని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపు ఇచ్చారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో జిల్లా యువ ఉత్సవ్ - గోడ ప్రతిని కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ రంగాలలో యువతను ప్రోత్స హించడంతో పాటు వారిలో నిభిడీకృ తమైన ప్రతి భను పెంపొందించడం లక్ష్యంగా యువ ఉత్సవ్ కార్యక్రమా లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహా రాలు క్రీడల మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజా నగరంలో డిసెంబర్ 11వ తేదిన జిల్లా యువ ఉత్సవ్ పోటీ లను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జిల్లా యువ ఉత్సవ్ లో (ఇండియా ఏ2047) అనే అంశం పై స్పీచ్, పెయింటింగ్ , కవిత్వం , మొబైల్ ఫొటోగ్రఫీ విభాగాలలో వ్యక్తిగత పోటీలు మరియు కల్చరల్ ట్రెడిషనల్ , ఫోక్ (గ్రూప్) , సైన్స్ ఎక్జిబిషన్ మేళా పోటీలలో గ్రూప్ మరియు వ్యక్తిగత పోటీలు ఉంటాయన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ వివరాలు తెలియ చేస్తూ, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ , ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు సర్టిఫికెట్లు ఉంటాయన్నారు. కావున జిల్లా లోని యువత ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని అలాగే యువ ఉత్సవ్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఇతర వివరాలకు ఈ 70954 12 584 మొబైల్ నెంబర్ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిషోర్, జిల్లా ప్రణాళిక అధికారి అప్పల కొండ, డిఎమ్హెచ్వో వెంకటేశ్వరరావు. పాల్గొన్నారు.

స్టెల్లా ఎల్ నౌకలో పీడీఎస్ బియ్యం గుర్తింపు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ లంగరు రేవులో నిలిపిన స్టెల్లా ఎల్ నౌకలోని కార్గోలో పిడి ఎస్ బియ్యం గుర్తించిన నేపధ్యంలో నౌకలో ఉన్న మొత్తం బియ్యాన్ని తనిఖీ చేసేందుకు 5 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కూడిన ప్రత్యేక తనిఖీ బృందాన్ని నియమిం చామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బృందంలో రెవె న్యూ, పౌరసరఫరాల శాఖ, పోలీస్, పోర్టు, కస్టమ్స్ శాఖలు, సివిల్ సప్లయిస్ కార్పొరే షన్ల నుండి మొత్తం 10 మంది అధికారు లను సభ్యులుగా నియమించామని ఆయన తెలి పారు. రెవెన్యూ శాఖ నుండి పివివి గోపాలకృష్ణ, పిఠాపురం తహశీల్దారు, పిఠాపురం, వెంకటేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, పౌర సరఫరాల శాఖ నుండియం విజయ్కుమార్, డిప్యూటీ తహశీల్దారు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నుండి టి సత్య రాజ్, పి నాగ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, పోలీస్ శాఖ నుండి యంవివి రవీంద్రనాథ్, ఎస్కే జానీ బాషా సబ్ ఇన్స్పెక్టర్లు, పోర్టు డిపార్టుమెంటు నుండి ఆఎంవి ప్రసాద్, ఆర్ వెంకటేశ్వరరావు, పోర్టు కన జ్సర్వేటర్లు, కస్టమ్స్ డిపార్టుమెంటు నుండి పి శ్రీధర్, సూపరిం టెండెంట్ ప్రత్యేక తనిఖీ బృందంలో సభ్యులుగా నియమించామన్నారు. ఈ అధికారుల బృందం స్టెల్లా ఎల్ నౌకలో ఉన్న బియ్యాన్ని నిబంధనల ప్రకారం తనిఖీ చేసి సమగ్రమైన నివేదిక సమర్పి స్తుందని, ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతా మని కలెక్టర్ తెలియజేశారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: ఉభయ తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగు తుందన్నారు. ఈ ఎన్నికల్లో జిల్లాలోని 20 పోలింగ్ కేంద్రాల్లో 2,667 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లాలో ఏలూరు అర్బన్ పోలింగ్ కేంద్రాలలో అత్యధికంగా 896 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా కుక్కునూరు మండలంలో ఆరుగురు తమ ఓటు హక్కు వినియోగిం చుకోనున్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 144 మంది పోలింగ్ సిబ్బందిని నియమిం చామన్నారు. ఏలూరు డివిజన్ పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలకు మూడు జోనల్ అధికారులను, మూడు రూట్లను ముగ్గురు రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఎన్నికల నిర్వహణకు 61 పెద్ద బ్యాలెట్ బాక్సులతోపాటు మరో ఆరు రిజర్వుగా ఉంచడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటికే యం సి సి అమల్లో ఉందన్నారు.15 ఎస్ ఎస్ టి బృందాలు,మరో 20 ఎఫ్ ఎస్ టి బృందాలు పనిచేస్తున్నాయన్నారు.పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.పోలింగ్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టరేట్లో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. కలెక్టరేట్లో 1950 తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏమైనా ఫిర్యా దులు ఉంటే తెలియ చేయవచ్చు అన్నారు. ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సహాయ పడేందుకు హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెల 9వ తేదీన కాకినాడలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. తొలుత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ బాక్స్ లను ఇతర స్టాట్యుటరీ సామాగ్రిని పరిశీలించారు.మార్కెడ్ ఓటర్ల జాబితాను అందు బాటులో ఉంచుకోవాలన్నారు.బ్యాలెట్ పేపర్లను పార్ట్ నెంబర్,సీరియల్ నెంబర్ పరిశీలించుకున్నది లేనిది కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ తదితరులు ఉన్నారు.

నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

విశాలాంధ్ర - భీమవరం : ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ నేడు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలోని ఇరవై మండల కేంద్రాల్లో ఇరవై పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఇరవై మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు మరో ఆరుగురు అదనంగా రిజర్వు లో ఉంటారన్నారు. అరవై మంది పోలింగ్ అధికారులు మరో పద్దెనిమిది మంది విధుల్లో ఉంటారని, ఇరవై మంది మైక్రో అబ్జర్వర్లు మరో ఆరుగురు రిజర్వ్ లో ఉంటారని ఆయన వివరిం చారు. మొత్తం 3,729 ఓటర్లకు,1461 మహిళలు, 2,263 పురుషులు ఉన్నారని, అత్తిలి మండలంలో 90, ఆకివీడు మండలంలో 90, ఆచం టలో 63, భీమవరంలో 759, గణపవరం లో 66, ఇరగవరంలో 53, కాళ్లలో 52, మొగల్తూరులో 88, నర్సాపురంలో 425, పెంటపాడులో 73, పోడూరులో 71, పాలకోడేరు లో 102, పెనుమంత్రలో 85, పెనుగొండలో 156, పాలకొల్లులో 480, తాడేపల్లిగూడెంలో 377, తణుకులో 407, ఉండి లో 69, వీరవాసరం లో 129, యలమంచిలి లో 94మంది ఓటును వినియోగించుకోంటారని ఆయన తెలిపారు.

రోడ్డు పనుల్లో రాజీ పడవద్దు

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర - దెందులూరు : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతలో రాజీ పడకుండా త్వరితగతిని పూర్తి చేయాలని సంబంధిత అధికా రులను జిల్లా కలెక్టర్ కె .వెట్రి సెల్వి ఆదేశించారు. బుధవారం దెందు లూరు మండలం శ్రీరామవరం రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా రహదారి నాణ్యత,పొడవు,వెడల్పు, అంచనా ఖర్చు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ గ్రామం నుంచి తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డు రిపేరు పనులు కొన సాగిస్తున్నామని ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ మోషే కలెక్టర్ కు వివరిం చారు.రోడ్డుకు డ్రైనేజీ ఏర్పాట్లకు కొంతమేరకు స్థలాన్ని వదులు తున్నారు లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గతంలో రోడ్డు పరిస్థితి రోడ్డు రిపేర్ చేసిన తర్వాత ఉన్న పరిస్థితి కి సంబంధించిన ఫోటోలను అందజేయాలని చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్అండ్బి అధికారులు , వర్క్ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

రోశయ్య వర్ధంతి

విశాలాంధ్ర – రాజానగరం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి,మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సొంతమని ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షులు మండవిల్లి వెంకన్న బాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గ్రంధి నానాబ్బులు అన్నారు. మాజీ సీఎం, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజానగరంలో గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల రాంబాబు ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రోశయ్య చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో జన్మించిన రోశయ్య భారతదేశానికే వన్నె తెచ్చేవిధంగా వివిధ పదవులు అలకరించారని, వాటిలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా ప్రజలకు అనేక సేవలందించారన్నారని గుర్తుచేశారు. తొలుత రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి దవులూరి గిరిబాబు, ముత్త రామకృష్ణ, రాజనగరం ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్త బాపిరాజు, మండల ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ పాలూరి ఏడుకొండలు, కంకటాల సత్యనారాయణ మూర్తి, పాలూరి నాగేశ్వరరావు ఆర్య వైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు ఉత్తమ పురస్కార్

విశాలాంధ్ర - ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం గ్రామానికి చెందిన కోనే వీర వెంకట సత్యనారాయణకు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావం తుల దినోత్సవ సందర్భంగా ఉత్తమ పురస్కార్ అవార్డును జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా అందజేశారు. ఈ విషయాన్ని సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పునః సమీక్ష చేయాలి

విశాలాంధ్ర – కలిదిండి: ప్రభుత్వ విద్యాశాఖ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా సిలబస్ పూర్తికాకుండానే ఎస్సీఈఆర్టీ రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో అనేక అసంబద్ధమైన అంశాలు ఉన్నాయని కార్యాచరణ ప్రణాళిక పునః సమీక్ష చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డా. డి శ్రీను అన్నారు. బుధవారం కలిదిండి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఆదివారం పండుగ సెలవుల్లో కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సి వస్తుంది అన్నారు. ఐచ్ఛిక సెలవు రోజులలో తరగతులు నిర్వహణ ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. సెలవు దినాలలో బోధించడం ఉపాధ్యాయ వర్గాల్లో అశాంతి ఆందోళన కలుగు తుందని, విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన ప్రమా ణాలతో కూడిన విద్యాబోధన చేయవచ్చని ప్రాథమిక సూత్రాన్ని విస్మరించకూడదన్నారు. మొన్నటి వరకు అపార్ గురించి ఆందోళన సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో కలిదిండి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఈ. దేవానంద్, ఎండి. సనావుల్లా, జిల్లా కార్య వర్గ సభ్యులు మేకా. రామారావు, జె.బాలాజీ, జి. నాగ రాజు, రాష్ట్ర కార్యదర్శి డి. వి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

రోశయ్య వర్ధంతి

విశాలాంధ్ర -కొవ్వూరు : సాధారణ స్థాయి నుంచి అసాధారణ వ్యక్తిగా రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుని ఆర్థిక అసమానతలను అందుపుచ్చుకొని, అపర చాణిక్యుడిగా, రాజకీయ దురంధరుడుగా పేరుందిన మహనీయుడు డాక్టర్ కొణిజేటి రోశయ్య అని కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మట్టే ప్రసాద్ తెలిపారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ రోశయ్య మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొణిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్య నాయకులు ఘన నివాళులర్పించారు. సందర్భంగా మట్టే ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా 16 పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కొణిజేటి రోశయ్యకే దక్కుతుం దన్నారు. కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొల్లేపర శ్రీనివాస్ కోశాధికారి తుమ్మలపల్లి నాగ రమేష్, వలివేటి ప్రసాద్,మాజీ అధ్యక్షులు ఎంబీఎస్ ప్రసాద్ దత్తుడు నాలం శ్రీనివాస్ కాకి అనిల్ సూర్య, దేవతు కృష్ణ ప్రసాద్ సత్య వరపు గురునాథ్, తదితర ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

విశాలాంధ్ర -భీమవరం: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అన్ని రంగాల్లో పెనవేసుకుని పోయిందని, వినూత్న ఆవిష్కరణలకు బీజం వేసిందని మలేషియాకు చెందిన యూనివర్సిటీ పుత్ర కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫ్యాకల్టీ డాక్టర్ జురీనా అనాపి పేర్కొన్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజ నీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అల్గరిథమ్స్ ఇన్ అడ్వాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ -2024 పేరిట మూడు రోజులపాటు జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సిఎస్ఇ హెడ్ డాక్టర్ బి.హెచ్.వి.ఎస్.రామకృష్ణంరాజు,ఎకడమిక్ డీన్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అధ్యక్షవర్గంగా వ్యవహరిం చారు. డాక్టర్ జరీనా మోహద్ అనాపి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విప్లవాత్మక మార్పులు తీసుకురావటమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్‌లో ఏ రంగమైన ఎఐతో మిళితమై ఉందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ సావనీరును మలేషియా శాస్త్రవేత్త జురీనా మోహద్ అనాపి విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణంరాజు, ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వి.పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్య

ఎంపీడీవోకు తెలియదట....?

విశాలాంధ్ర- చాట్రాయి :మంత్రి సారథి బాధ్య తలు తీసుకున్న తర్వాత ఫస్ట్ ...ఫస్ట్ వచ్చింది చీపురు గూడెం... చూసింది ఎక్కడానికి మెట్లు లేని వాటర్ ట్యాంక్.... పగిలిన పైపులు, కలుషిత నీరు. నేటికీ ఆ సమస్య అలానే ఉండటం ఒక ఎత్తు అయితే మం డల అభివృద్ధి అధికారి ఇన్‌చార్జి బాధ్యతలలో అనేక సార్లు ప్రవేట్ వ్యక్తిని ప్రసన్నం చేసుకోవడానికి వెళ్లిన ఆమెకు వాటర్ ట్యాంక్ సమస్యే తెలియదు అని చెప్ప డం గమనార్హం. గత రెండు రోజుల నుంచి చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో సారథే వారధి ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరుతో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎంపీడీవో ఐ విజయలక్ష్మిని చీపురుగూడెం వాటర్ ట్యాంక్ సమస్య గురించి ప్ర శ్నించగా ఆమె మాట్లాడుతూ తాను కొత్తగా వచ్చానని అస్సలు తనకు వాటర్ ట్యాంక్ సమస్యే తెలియ దన్నారు. గడచిన ఐదు నెలల క్రితం మంత్రి సారధి ఫస్ట్ ఫస్ట్ చూసిన సమస్య అదిమీకు తెలియక పోవడం ఏమిటని ప్రశ్నించగా...? తాను కొత్తగా వచ్చాను అన్నారు. మీరు వచ్చి ఎంతకాలం అవుతుం ది అనగా...30 రోజులని సమాధానం ఇచ్చారు. కొత్తగా వచ్చిన రికార్డులు ఇక్కడే ఉన్నాయి కదా? మీరు రికార్డులు చూడరా? మంత్రి సీరియస్‌గా చెప్పిన పని మీకు పట్టదా అని ప్రశ్నించగా మౌనం వహించారు. సాక్షాత్తు మంత్రి చూసిన సమస్య ఐదు నెలలు గడచిన నేటికీ కనీస పనులు మొదలుపెట్టని పరిస్థితి. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థంపడతోందని పలువురు అంటున్నారు.

సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవంలో బుధవారం108 పాల కావిళ్ళతో దేవరపల్లిలో గల అన్ని దేవాలయాలు సందర్శించి గ్రామసభ నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 మంది ముత్తైదువులు భక్తులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నుంచి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ముందుగా మెరక వీధి వినాయకుని ఆలయం శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం చౌడేశ్వరి ఆలయం విజయ దుర్గాలయం శ్రీ సాయిబాబా ఆలయం, శ్రీశ్రీశ్రీ బాలదుర్గమ్మ ఆలయం పల్లపు వీధిలో గల సౌభాగ్య దుర్గాంబికా ఆలయం బీసీ కాలనీలో శ్రీకృష్ణుని ఆలయం గుండా పాల కావిళ్ళతో ఊరేగింపు నిర్వహించారు. దేవరపల్లి శ్రీశ్రీశ్రీ బాల దుర్గమ్మ ఆలయం కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ, కోశాధికారి కామిశెట్టి దుర్గారావు, కమిటీ సభ్యులు కామిశెట్టి మంగ, గారపాటి అప్పారావు బాలదుర్గమ్మ ఆలయం నుంచి పాలకావిళ్లను తీసుకుని వెళ్లి శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గణపవరం: బాల్య వివాహాలు, శారీరక మానసిక ప్రభావాలపై అవగాహనా సదస్సు నిర్వహించినట్లు వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు తెలిపారు బుధవారం గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ మరియు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సంయుక్తంగా తలపెట్టిన "నేషనల్ జెండర్ కాంపెయిన్ - నయీ చేతన" లో భాగంగా బాల్య వివాహాలు - శారీరక %ఓ% మానసిక ప్రభావాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా డాక్టర్ కస్తూరి శిరీష, మెడికల్ ఆఫీసర్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఈ సదస్సులో పాల్గొని బాల్య వివాహాలు కారణాలు, హానికర శారీరక, మానసిక ప్రభావాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. వివాహానికి ప్రభుత్వం నిర్దేశించిన కనీస వయసుతో పాటు శారీరక మరియు మానసిక సంసిద్ధత అవసరమనీ, బాల్య వివాహాల వలన వివాహం చేసుకున్న వారికే కాకుండా పుట్టే పిల్లలకు కూడా హానికరమని శిరీష అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ డాక్టర్ కె. స్వరూప రాణి, అధ్యాపకులు డాక్టర్ టి. అక్కిరాజు, డాక్టర్ జి. వెంకట రావు, డాక్టర్ జి. వెంకటరమణ, పి. భాస్కర్ రావు, రాణి దుర్గ, బాలమణికంఠ మరియు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవజాత శిశువుల రక్షణలో 'బ్లూరైన్' రికార్డు

విశాలాంధ్ర - కాకినాడ : నవజాత శిశువుల సంరక్షణలో స్థానిక దంటువారి వీధిలో నున్న బ్లూ రైన్ హాస్పిటల్ ఉభయ గోదావరి జిల్లాల్లో కొత్త రికార్డును నమోదు చేసుకుందని హాస్పటల్ అధినేత డా ఎమ్ శుభశేఖర్ రెడ్డి చెప్పారు. నవజాత శిశు వుల సంరక్షణకు 'ధృతి ఫౌండేషన్ ట్రస్ట్' ఎంతో సహాయ సహకారాలను అందిం చడం వల్లే తాము నిర్వహించిన 102 శిశు వులు 1.1 కేజీలలోపే జన్మించారని అందులో ముగ్గురు మాత్రం 500 గ్రా 600 గ్రా లోపే జన్మించడం జరిగిందని వారిని వైద్య చికిత్సద్వారా రక్షించగల గడం గొప్పవిషయమన్నారు. తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోగలిగామని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా నవజాత శిశువుల పేరెం ట్స్ డా ఎం శు భశేఖర్‌రెడ్డి, డా అనుపమ, డా సుజన మెడికల్ టీమ్‌ను స్థానిక దంటు వారి వీధిలో నున్న బ్లూ రైన్ హాస్పిటల్ ప్రాంగణంలో బుధవా రం మధ్యాహ్నం అభినందన కార్యక్ర మాన్ని నవజాత శిశు వుల పేరెంట్స్ ఎమ్. దీప్తి, బోరా రమ్యతో పాటు పలువురు పాల్గొని పుష్పకుశ్చాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డా శు భశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు వైద్య సేవలు పొందుతున్న సమయంలో లోపల ఉన్న శిశువు హై రిస్క్‌తో గమనించడం పేరెంట్స్‌కు ఆ విషయాన్ని తెలిపి వైద్యుల సంరక్షణలో సుఖ ప్రసావానికి అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా వారిని రక్షించడంలో తనతో పాటు తమ వైద్య సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని డాక్టర్ శు భశేఖర్ రెడ్డి వివరించారు. ఇటువంటి నవజాత శిశువుల వైద్య సేవలలో ధృతి ఫౌండేషన్ 50శాతం దాకా ఆర్థిక సహకా రాన్ని అందిస్తోందని, అంతేకా కుండా ఇతర హాస్పిటల్స్‌లో ఇటువంటి కేసులు ఉన్న యెడల వారికి కూడా వైద్య సేవలకు అవసరమైన రాయితీ కల్పించడానికి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని చెప్పారు. తాము నిర్వహించిన 102కు పైగా నవజాత శిశువుల సంరక్షణలో 22 మంది బేబీలకు ధృతి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో వైద్య చికిత్సలు అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మారుమూల గ్రామ ప్రజలు, రైతులు, చిన్న చిన్న కారు రైతులు, రైతు కూలీలు ఆర్థికంగా వెనుకబడిన వారికి హై రిస్క్ ప్రెగ్నెన్సీ కలిగిన మహిళలకు ధృతి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయ సహకార అందించడమే కాక మిగిలిన వారికి వైద్య సేవలు అందించడం లోనూ సహాయం అందించడం జరుగుతుందని డాక్టర్ శు భశేఖర్ రెడ్డి ప్రస్తావించారు. బ్లూ రైన్ హాస్పిటల్స్ చైల్డ్ ట్రస్ట్ హాస్పి టల్స్‌లలో వైద్య సేవలకు అవసరమైన రాయితీతో కూడిన ఆర్థిక సహకారాన్ని ధృతి ఫౌండేషన్ ట్రస్ట్ అందిస్తుందని ప్రధానంగా బేబీ శిశువుల సంరక్షణకే తాము అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని శుభశేఖర రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్ర మంలో బ్లూరైన్ హాస్పిటల్ పరిపాలనా ధికారి పద్మాకర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

వైకల్యం.. విజయానికి అడ్డుకాకూడదు

విశాలాంధ్ర-నల్లజర్ల : మంగళవారం దివ్యంగుల దినోత్సవ సందర్భంగా నల్లజర్ల జాషువా నగర్‌లో గల ఎలిమెంట్రీ స్కూల్ 2 నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇండెక్స్ అధ్యక్షులు శేషు కలపాల (ఇస్స్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది ప్రయత్నానికి, ప్రయోగానికి, విజయానికి అడ్డు కాకూడదన్నారు. అందుకు సమాజంలో ప్రతీ ఒక్కరూ వారికి తోడ్పాడు ఇవ్వడమే కాకుండా వారి సామర్థ్యానికి అనుగుణంగా అవకాశాలు అందించే బాధ్యత తీసుకోవాలని , అందుకు ఇండెక్స్ సంస్థ ప్రయత్నిస్తుందని అధ్యక్షులు శేషు ఇస్స్ తెలిపారు. స్కూలు అధ్యాపకులు, గ్రామ పెద్దలు ఇస్క్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

విశాలాంధ్ర - కాకినాడ : కీర్తి శేషులు ఘంటసాల వెంకటేశ్వరావు జయంతి బుధవారం స్థానిక బాలా త్రిపురసుందరి అమ్మవారి ఆలయం ఎదుట గల ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరావు(నానాజీ), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ రావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ముఖ్య అతిథులుగా పాల్గొని ఘంటసాల పాడిన పాటలు ఆయన పాడిన నమో వెంకటేశ అనే పాట ఎప్పటికీ స్థిర స్థాయిగా ఉంటుందని అలాగే ఆయన ప్రాంతాల గురించి వారి భావోద్వేగాలపై పాడిన పాటలు వచ్చే తరానికి కూడా ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అలాగే ఘంటసాల కోడలు కృష్ణ కుమారి, వానిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కన్న తండ్రినే మరిచిపోతున్న ఈరోజుల్లో ఘంటసాలను గుర్తుంచుకొని ఆయన జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు కళా పరిషత్ అధ్యక్షుడు పంపన దయానంద బాబు వారి సహచరుల్ని అభినందించారు. ఈ జయంతి వేడుకల్లో,కర్రి బామిరెడ్డి, కర్రి అత్యుత రామిరెడ్డి, గ్రంధి రాజా, బదుగు బాబి, ఉంగరాల వెంకటేశ్వరావు, జంక్షన్ బాబ్జి, సిరంగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

ఆదిత్య విశ్వవిద్యాలయంలో న్యాయ సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం నందు ఆదిత్య విశ్వవిద్యాలయం ఐసీసీ కమిటీ నిర్వహించిన "న్యాయ దినోత్సవం మరియు వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా" న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులలో మహిళల హక్కులు మరియు రక్షణ విధానాలపై అవగాహన పెంచడం లక్ష్యంగా నిర్వహించబడింది అని విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ప్రధాన సివిల్ జడ్జి జి హర్ష వర్ధన్ విచ్చేసి, న్యాయ పరమైన సాధికారత, రాజ్యాంగ అంశాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సదస్సులో ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డా ఆర్ సునీత, డా యు రాజ్యలక్ష్మి, డా ఎస్ అరుణ కుమారి, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - పిఠాపురం : మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని పిఠాపురం ఆర్యవైశ్యులు కొనియాడారు. స్థానిక పెద్దబజార్ సెంటర్లో వున్న రామకృష్ణ కళ్యాణ మండపంలో కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అజాతశత్రువు, రాజకీయ చాణుక్యుడు, మచ్చలేని నాయకులు అని నేటి యువతరం రాజకీయం రోశయ్య చరిత్రని చూసి నేర్చుకోవాలి అని పిఠాపురం ఆర్యవైశ్యులు అన్నారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు రాజకీయాలలోకి రావాలని రోశయ్య ఎక్కువగా ఆకాంక్షించారని, రోశయ్య ఎప్పుడూ పదవులు కోసం పనిచేయలేదు అన్నారు. ఆయన నిస్వార్థమైన చేసిన సేవలకు రాష్ట్ర స్థాయిలో, జాతీయస్థాయిలో ఆయనను వెతుక్కుంటూ పదవులు వచ్చాయని, రోశయ్యని చూసి చాలా నేర్చుకోవాలి అని కృష్ణ కొనియాడారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఆర్యవైశ్య అధ్యక్షుడు, జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీ కేతవరపు కృష్ణ, వాసవి కన్యకపరమేశ్వరి ఆలయ అధ్యక్ష, సెక్రటరీ, ట్రెజరీ, దంగేటి సత్తిపండు, కంచర్ల నగేష్, కర్ణాటకాపు తాతాజీ, పిఠాపురం మండలం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఇమిడిశెట్టి నాగేంద్ర కుమార్, ప్రసాద్, సురేష్, గుప్తా, అనంత్, వాగు శ్రీను, పి దత్తు, వీరబాబు, విగ్నేష్, జగదీష్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల వినూతన్న ధర్నా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని కోరుతూ బుధవారం 19వ రోజు కార్మికులు చెవిలో పూలతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిఐటియు కార్యదర్శి ఇ చంద్రావతి, వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, ఆర్‌పిఐ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనాల లాజర్ లు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధాంతరంగా ఫ్యాక్టరీ మూసివేస్తే అందులో పనిచేసే 409 మంది కార్మికులు భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి కార్మికులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి

నాయకులు అల్లాడి లక్ష్మి, సిహెచ్. హేమలత, సత్య, గని లక్ష్మి, వెంకటలక్ష్మి కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, కే చక్రధర్, సిహెచ్ గోవింద్, దర్మాజీ, ఎస్ జయలక్ష్మి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, జి వరలక్ష్మి, శివలక్ష్మి, టి దేవి పాల్గొన్నారు.

సర్వేలు పూర్తి చేయాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రభుత్వ ఆదేశాలు మేరకు చేస్తున్న వివిధ రకాల సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడివో, ఇంచార్జ్ డిఎల్పిఓ ఐ రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్‌తో కలసి ఆయన సచివాలయ ఉద్యోగులకు సర్వేలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, హౌస్ హోల్ట్స్, భూముల సర్వే, యానిమల్ హస్బండ్రీ వంటి ఇచ్చిన ప్రతి యాప్‌ను అనునిత్యం అప్డేట్ చేయాలని, దీనికి సంబంధించిన నియమాలు, నిబంధనలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. అలాగే మీ గ్రామ పరిధిలోని సూక్ష్మ,

చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థితి గతులను సమగ్ర సర్వే చేస్తూ ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ పరిశ్రమల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పన, పరిశ్రమలు అభివృద్ధి చెందితే పంచాయతీలకు ఆదాయ వనరుగా కూడా సమకూరుతుందన్నారు. మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కె సతీష్ మోహన్, టైపిస్టు మీరా సాహెబ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భలే మంచి ఛాన్స్..

విశాలాంధ్ర కొవ్వూరు : మద్యం అక్రమ వినియోగదారులకు ప్రభుత్వం ప్రకటించిన డ్రైడే రోజులన్ని వారికి పండుగ అది ఆగస్టు 15, జనవరి 26 అక్టోబర్ 2 ఇలా పలు రోజుల్లో ప్రభుత్వం మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ దుకాణాలను మూసి వహిస్తుంది. ముందురోజు ఎక్సైజ్ అధికారులు షాపుల వద్దకు వచ్చి తాళాలు వేసి షీల్ వేసి వెళ్తుంటారు. అయితే బహిరంగ మార్కెట్లో బ్లాక్‌లో మద్యం బాటిల్లు విక్రయించేవారు ముందు రోజు నుంచే జాగ్రత్తపడి మద్యం కొనుగోలను వివిధ మార్గాల ద్వారా కొనుగోలు చేసి డంపు చేసుకుంటారు సాయంత్రం మద్యం దుకాణాలు మూసివేసిన వెంటనే వీరు తలపైకి వచ్చి కోటర్ బాటిల్‌కి వంద రూపాయలు చొప్పున ఎగస్ట్రా వేసి అమ్ముతుంటారు. వీరి పేర్లు ఫోన్ నెంబర్లు మద్యం ప్రియుల సెల్లో దాచుకుంటారు. వీరు ఫోన్ చేసిన వెంటనే వారు ఎక్కడ ఉన్నది తెలుసుకొని అక్రమ మద్యం బ్లాక్ విక్రయదారులు స్వయంగా తెచ్చి వారి చేతులకి ఇచ్చి డబ్బులు తీసుకుంటారు. గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్న సమయంలో కొంత మేరకు పోలీసులు, ఎక్సైజ్అధికారులు దాడులు చేసి వారిని పట్టుకునేవారు. ఇప్పుడు దుకాణాలు ప్రైవేట్ పరం కావడంతో బ్లాక్ మద్యం విక్రయదారులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు ప్రైవేట్ మద్యం దుకాణాల నిర్వాహకులు వారి సిబ్బందిని షాపు పక్కనే ఉంచి వారు కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఒకవేళ అధికారులు సీరియస్ యాక్షన్ తీసుకుంటే అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు ఫోన్ చేసి విషయాన్ని దాటవేయాలని అధికారులకు చెబుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ఎటువంటి మామూలు దక్కేవి కాదు ఇప్పుడు మద్యం దుకాణాలు ప్రైవేట్ పరం కావడంతో వారికి మామూలు ఇచ్చి వారిని సిండికేట్లు సంతోష పెడుతున్నట్లు తెలుస్తోంది మరి ఇంకేముంది అధికారులు వారికి కావలసిన సొమ్ము దక్కుతున్నప్పుడు ఇంకెందుకు బ్లాక్ మార్కెట్ మద్యం విక్రయదారుల వంకచూస్తారు అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

వృద్ధాశ్రమంలో తోటబాబు వర్ధంతి

విశాలాంధ్ర, కడియం : రాజమండ్రి డివిజన్ పంచాయతీ రాజ్ విభాగంలో అనేక పంచాయతీల్లో విధులు నిర్వహిస్తూ అకాల మృతి చెందిన కొనగళ్ళ తోటబాబు 5వ వర్ధంతి సందర్భంగా వేమగిరి పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన సతీమణి కొనగళ్ళ జ్యోతి ఆధ్వర్యంలో కడియం మండలం వేమగిరి పుష్పర మాత వృద్ధాశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా వృద్ధుల సమక్షంలో తోటబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలో గల వృద్ధులకు మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేసి, వివిధ రకాల ఫలాలను అందజేశారు. మృదుభాషి , స్నేహశీలైన కోటబాబు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాతో సజీవంగానే ఉన్నారని పలువురు వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోందిపై అవగాహన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని వాకపల్లిలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం వ్యవసాయ శాఖ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత శర్మ మాట్లాడుతూ రైతులు దాళ్వలో వేయాల్సిన వరి రకాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపరాలు, కోతులు, అడవి పందులు నివారణ తదితర విషయాలు రైతులకు వివరించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి వైవి గంగాధర్ మాట్లాడుతూ సబ్సిడీపై విబిఎన్ 8 మినుములు రైతులకు అందు బాటులో ఉన్నాయని కావలసిన రైతులు ప్రత్తిపాడు అగ్రికల్చర్ ఆఫీసులో కానీ, గ్రామ రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొంగల నాగేశ్వరావు, టిడిపి నాయకులు కురందాసు అప్పలరాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రామలక్ష్మి, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన ముద్రగడ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : వైసిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ముద్రగడ గిరిబాబులు కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా నియమించినం దుకువైయస్ జగన్మోహన్ రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రజ క్షేత్రంలో ప్రభుత్వ విధానాలపై పోరాటాలు చేయాలని ముద్రగడ గిరిబాబుకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మత్రి కురసాల కన్నబాబు, గౌతు స్వామి తోట రామకృష్ణ, పెంటకోట నాగబాబు, చక్కపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.